ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-06-2025 శుక్రవారం

ట్యాంక్ బండ్ పై ఘనంగా కుమ్మర్ల తొలిబోనం జాతర
లిక్కర్ కేసు నిందితులకు నార్కో టెస్ట్?

## లిక్కర్ కేసు నిందితులకు నార్కో టెస్ట్?

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన లిక్కర్ స్కాం కేసు విచారణలో కీలక మలుపు తిరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితులపై మరింత సమాచారం రాబట్టేందుకు నార్కో అనాలసిస్ పరీక్షలు నిర్వహించాలని ప్రత్యేక దర్యాప్తు బృందం ఆలోచిస్తున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఉన్నతాధికారులతో చర్చించిన తరువాత, వారి ఆమోదంతో కోర్టులో అనుమతి కోరే పిటిషన్ దాఖలు చేయాలని సిట్ సిద్ధమవుతోంది.**



నిందితులపై నార్కో టెస్ట్ విధించే అవకాశం కోర్టు అనుమతి ఇచ్చినట్లయితే ఈ టెస్టులు ముఖ్య నిందితులు అయిన రాజ్ కసిరెడ్డి, కృష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయ్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మరియు గోవిందప్పపై నిర్వహించే అవకాశ ముందని సమాచారం. నార్కో టెస్ట్ ద్వారా వారి నుంచి నిజాలను వెలికి తీసేందుకు దర్యాప్తు అధికారులు ప్రయత్నిం చనున్నారు. ఇప్పటికే జరిగిన విచారణల్లో మిగతా ఆధారాలు తక్కువగా ఉండటంతో, నిజానిజాల్ని తెలుసుకోవడానికి ఈ పరీక్షలు కీలకంగా మారనున్నాయి. న్యాయ పరిరక్షణలో కీలక ముందడుగు నార్కో టెస్ట్‌లు సాధారణంగా న్యాయ అనుమతి అవసరమైన అంశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారు పరీక్షకు అవసరం ఉంటుంది. అయితే ఈ కేసులో ప్రజాదరణ పొందిన నేతలు కూడా ఉండటం, రాజ కీయ స్థాయిలో దర్యాప్తు సాగుతోందన్న ఆరోపణలు ఉండ టంతో, న్యాయ స్థాన అనుమతితో ఈ పరీక్షల వైపు అడుగులు వేస్తున్నారు.

## నేడు 3 జిల్లాల్లో చంద్రబాబు పర్యటన

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (జూన్ 27) రాష్ట్రంలోని మూడు ప్రధాన జిల్లాల్లో పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు విజయ వాడలో జరగనున్న బినీళీగి టూరిజం కాంక్లేవ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొనబోతున్నారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప ర్యాటక అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సా హం కోసం నిర్వ హించబడుతోంది. టూరిజం రంగంలో అభివృద్ధికి అవ కాశం కల్పించే అంశాలపై సీఎం కీలకంగా మాట్లాడే అ వకాశం ఉంది. గుంటూరు: పోలీస్ హ్యాకథాన్ కార్యక్రమం విజయవాడ కార్యక్రమం అనంతరం చంద్రబాబు గుం టూరు జిల్లాలోని ఇంజినీరింగ్ కళాశాలకు వెళ్లి ఆర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్ ఫర్ ఏపీ పోలీస్ – హ్యాకథాన్ 2025" కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్రంలో పోలీసింగ్ వ్యవస్థను ఆధునీకరించే దిశగా అడుగులు వేసే ఈ కార్య క్రమం ద్వారా నూతన సాంకేతికతను ప్రవేశపెట్టే అవ కాశాలు ఉండనున్నాయి. యువ ఇంజినీర్ల ప్రతిభను ప్రో త్సహించేందుకు హ్యాకథాన్ ముఖ్యంగా గుర్తిం చబడు తోంది. పల్నాడు జిల్లాలో పరిశ్రమల పర్యటన గుంటూరు పర్యటన అనంతరం సిఎం చంద్రబాబు పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం కొండవీడుకు వెళ్లి జిందాల్ సంస్థ నిర్వహిస్తున్న వేస్టు ఎనర్జీ" ప్లాంటును సందర్శిం చను



న్నారు. ఈ ప్రాజెక్ట్ శుభ్రమైన శక్తి ఉత్పత్తికి, పరి శ్రమల మేలుకోసం కీలకంగా అభివృద్ధి చేస్తోంది. రాష్ట్రంలో పారి శ్రామికీకరణకు గ్యారంటీ ఇచ్చే విధంగా సీఎం పర్యటనలు కొనసాగుతున్నాయి. పర్యటనలో పల్నాడు ప్రజలు, పార్టీ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది.

## కడప జిల్లాలో ఎలక్ట్రిక్ స్కూటర్ పేలి మహిళ మృతి



**కడప** జిల్లా యర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలో ఈరోజు ఉదయం జరిగిన ఘోర ప్రమా దం స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇంట్లో ఛార్జింగ్ పెట్టిన ఎలక్ట్రిక్ స్కూటర్ ఒక్క సారిగా పేలిపోవడంతో వెంకట లక్ష్మమ్మ (వయస్సు 62) అనే వృద్ధ మహిళ అగ్నికి ఆహుత య్యారు. ఈ ప్రమాదంతో ఆమె కుటుంబం గ్రామం మొత్తం విషాదంలో మునిగిపోయింది. ప్రమాదం వివరాలు: వివరాల్లోకి వెళితే, పోట్లదుర్తి గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ (62) కుటుంబ సభ్యులు రోజూ లాగే తమ ఎలక్ట్రిక్ స్కూటర్‌కు రాత్రి ఇంట్లో ఛార్జింగ్ పెట్టారు. అయితే, తెల్లవారు జామున ఛార్జింగ్‌లో ఉన్న స్కూటర్ పెద్ద శబ్దంతో పేలిపోయింది. స్కూటర్‌కు స మీపంలోనే నిద్రిస్తున్న వెంకట లక్ష్మమ్మపై ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. పోలీసులు చేప ట్టిన చర్యలు: విషయం తెలుసుకున్న ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి. ప్రజలకు హెచ్చరిక: ఎలక్ట్రిక్ వాహనాలను తప్పనిసరిగా నాణ్యమైన కంపెనీల నుండి కొనుగోలు చేయాలని, చౌక బ్రాండ్లు లేదా నకిలీ ఛార్జింగ్ ఉపకరణాలు వాడవద్దని నిపుణులు హె చ్చరిస్తున్నారు. అలాగే ఇంట్లో ఛార్జింగ్ పెట్టేటప్పుడు కనీస భద్రతా నియమాలను పాటించాలి. ఛార్జింగ్ సమయంలో వాహనం దగ్గర ఎవరూ ఉండకుండా చూసుకోవడం, వేడి గదుల్లో ఛార్జింగ్ చేయకపోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

## బిజెపి నేత రఘునందన్ కు భద్రత హెచ్చింపు

**మెదక్** ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావుకు భద్రత పెంచాలని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్ణయించింది. ఇటీవల ఆయనకు మావోయిస్టుల పేరుతో బెదిరింపు కాల్ వచ్చిన విషయంవిదితమే.



ఈ ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేసిన పోలీసు శాఖ, రఘునందన్ రావుకు అదనపు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని నిర్ధారించింది. ఈ నేపథ్యంలో, రఘునందన్ రావు పర్యటనల సమయంలో పోలీసు ఎస్కార్ట్ను ఏర్పాటు చేయాలని పోలీసులు బిజెపి నేత రఘునందన్ కు భద్రత హెచ్చింపు శాఖ నిర్ణయిం చింది. ఈ మేరకు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ముగ్గురు పోలీసు సూపరింటెండెంట్లకు ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. పీపుల్స్ వార్ మావోయి స్టునంటూ గుర్తు తెలియని వ్యక్తి రఘునందన్ రావు కు ఫోన్ చేసి బెదిరించాడు. సోమవారం సాయంత్రంలోగా హతమారు స్తామంటూ ఆగంతకుడు హెచ్చ రించాడు. తాను మధ్యప్రదేశ్ కు చెందిన మావోయిస్టునని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలోని ఒక ప్రైవేటు పాఠశాలలో జరిగిన కార్య క్ర మానికి ఎంపీ రఘునందన్రావు హాజరైన సమయంలో ఈ బెది రింపు కాల్ వచ్చింది. ఆ సమయంలో రఘునందన్ రావు పీఏ ఫో న్ మాట్లాడారు. బెదిరింపు నేపథ్యంలో రఘునందన్ రావు డీజీపీ, మెదక్ జిల్లా ఎస్పీ, ఇతర పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు.


## ఈరోజు రాధాకృష్ణ, విశ్వేశ్వర్ రెడ్డి వాంగ్మూలం



**తెలంగాణలో** సంచలనం రేపుతున్న ఫోన్ ట్యా పింగ్ కేసులో విచారణ మరింత వేగవంతమ వుతోంది. తవ్వుతున్నకొద్దీ బాధితుల పేర్లు వరుస గా వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో కీలకం గా భావిస్తున్న ఆంధ్రజ్యోతి ఎండీ రాధాకృష్ణకు ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు జారీ చేసింది. ఆయన ఫోన్ ట్యాప్ చేసినట్లు ఆధా రాలు లభించాయని అధికారులు అనుమానిస్తు న్నారు. అందుకే ఈరోజు ఉదయం 11 గంటలకు ఆయన విచారణకు హాజరుకాను న్నారు. బీజేపీ ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి విచారణకు హాజరు ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక నాయకుడు బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఆయన ఫోన్ కూడా ట్యాప్ చేసినట్లు సిట్ గుర్తించినట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టతకోసం ఆయనను కూడా ఈ రోజు విచారణకు పిలవడం జరిగింది. టెలిఫోనిక్ సం భాషణలు రాజకీయ లబ్ధికి వాడినట్లుగా ఆరోపణ లు వస్తుండటంతో, ఈ కేసులో ప్రతిపక్ష నేతల తోపాటు మీడియా ప్రతినిధుల పేర్లు కూడా విచా రణకు నెట్టెస్తున్నాయి. మరిన్ని రాజకీయ పేర్లు వెలుగులోకి రావచ్చా? ఇటీవల మంత్రి వివేక్ కూడా తన ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపణలు చేశారు. దీనితో ఈ వ్యవహారంలో రాజకీయ ప్రేరణలపై అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

## నేడు ఏపీ వ్యాప్తంగా వర్షాలు

**ఆంధ్రప్రదేశ్** వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటిం చింది. ఇది గడిచిన కొన్ని రోజులుగా కొనసాగుతున్న వాతావరణ మార్పులలో భాగంగా మరో కీలక పరిణా మంగా పేర్కొనవచ్చు. అల్పపీడన ప్రభావంతో తూర్పు మరియు దక్షిణ ఆంధ్రప్రదేశ్ జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని అధికా రులు తెలిపారు. వర్షాల ప్రభావిత ప్రాంతాలు ఈరోజు వర్షాలు కురిసే అవకాశమున్న జిల్లాలు: శ్రీకాకుళం, విజయ నగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, అన్నమయ్య, చితూ రు మరియు తిరుపతి జిల్లాలు. ఈ ప్రాంతాల్లో వాతా వరణ శాఖ తేలికపాటి వర్షాలుగా పేర్కొన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు పడే అవకాశం కూడా ఉంది.



## ఆప్కో ఉద్యోగులకు 2022 పీఆర్సీ అమలు

**విజయవాడ:** ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగంగా ఆప్కో ఉద్యోగుల కు సైతం 2022 పిఆర్సి ని అమలు చేయా లని ఆంధ్రప్రదేశ్ హ్యాండ్ లూమ్స్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ కార్యవర్గం నిర్ణయించింది. బుధవారం విజయ వాడ ఆప్కో కేంద్ర కార్యాలయంలో సంస్థ ఛైర్మన్, చేనేత జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా అధ్యక్షతన పాలక మండలి సమావేశం జరిగింది. ఆప్కో ఉద్యోగులకు పిఆర్సి అమలు చేనేత కార్మికుల అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై లోతుగా చర్చించిన పాలకమండలి కీలక అంశాలను అమోదించింది. ప్రధా నంగా గత ప్రభుత్వ హాయాంలో ఆప్కో ఉద్యోగులకు పిఆ ర్సి అమలు చేయకుండా కాలయాపన చేయగా, ప్రస్తుత బోర్డు ఉద్యోగుల శ్రేయ స్సు ను దృష్టిలో ఉంచుకుని, ఇప్ప టి నుండి పెరిగిన జీతాలు మంజూరు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా సిసోడియా మాట్లాడుతూ అప్కో ఆర్థిక పరమైన ఇబ్బం దులు ఎదుర్కొంటున్న ప్పటికీ, సంస్థ ఉన్న తికి ఒక పక్క ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేస్తూ, మరోవైపు ఉద్యోగుల అంకాంక్షలకు అనుగు ణంగా వ్యవహరించామన్నారు. ఈ నిర్ణయం వల్ల అప్కో శాశ్వత ఉద్యోగులు లబ్ది పొందుతారన్నారు. మరోవైపు ఉద్యోగుల సంపాదిత సెలవులో ప్రతి సంవత్సరం 15 రోజులు సెల వును నగదుగా మార్చుకునేందుకు సైతం పాలకమండలి ఆమోదం తెలిపిందన్నారు. ఆప్కో ఉన్నతికి సంబంధించి పలు నిర్ణ యాలను సైతం పాలక మండలి ఆమోదిం చిందని సంస్థ నిర్వహణా సంచా లకులు విశ్వ మనోహర న్ తెలిపారు. ఆప్కో పై ఇండియన్ ఇన్ స్టిట్యూ ట్ ఆఫ్ మేనేజ్ మెంట్ నిర్వహించిన అధ్యయనం నివేదికను పరిగణనలోకి తీసుకుని తదనుగుణంగా కార్యా చరణ రూపొందించాలని నిర్ణయించా మన్నారు. సొసైటీ లకు పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. విశ్వవ్యాప్త విక్రయాలను ప్రోత్స హించేలా ఆప్కో వెబ్ సైట్ ను ఆధునీకరిం చనున్నా మని విశ్వ మనోహరన్ తెలిపారు. అప్కో, లేపాక్షి సంస్థల ఉత్పత్తులు రెండు సంస్థల షోరూమ్ లలో ఉండేలా జౌళి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా



అధ్యక్షతన జరిగిన ఆప్కో పాలక మండలి సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని పాలకమండలి స్వాగతిం చింద న్నారు. చేనేత, జౌళి శాఖ కమీషనర్ జి. రేఖారాణి మాట్లాడుతూ చేనేత కార్మికులకు మెరుగైన వేతనాలు లభించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సమావే శంలో పాలకమండలి డైరెక్టర్లుగా ఉన్న నాబార్డు ఎజిఎం మిలింద్ చౌసల్కర్, ఆప్కాబ్ సిజిఎం నర్రా వెంకటరత్నం, ఎన్ సిడిసి ప్రాంతీయ సంచాలకులు స్నేహాన్లు గోస్వామి, ఆన్ లైన్ విధానంలో పరిశ్రమల శాఖ ఉప కార్యదర్శి నే తల వీర విజయ కుమారి పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై ఘనంగా కుమ్మర్ల తొలిబోనం జాతర

**హైదరాబాద్:**

**తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం జాతర వేడుకలు ట్యాంక్ బండ్ పై ఘనంగా నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్, రాజ్యసభ సభ్యుడు ఎం. అనిల్ కుమార్ యాదవ్, ఆర్. కృష్ణయ్య హాజరై తెలంగాణ కుమ్మర్ల తొలి బోనం సందర్భంగా శుభాకాంక్షలు తెలియచేశారు.**



జూన్ 26 నుండి జులై 24 వరకు ఆషాఢం బోనాలు

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మట్టి బోనం ఎత్తుకుని అమ్మవారు తెలంగాణ ప్రజలందరినీ చల్లగా చూడాలని వేడుకోవటం మన సాంప్రదాయమని అన్నారు. మన సాంప్రదాయాలకు అనుగుణంగా ఈరోజు నుండి జులై 24 వరకు ఆషాఢం బోనాలు జరుగుతాయని, ముందుగా గోల్కొండ బోనాలు, జులై 1న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, 13న ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, 20న లాల్ దర్వాజా బోనాలు జరుపు కోబోతున్నామని తెలి పారు. అందరూ అమ్మ వారి ఆశీర్వాదం పొందాలని నెత్తిమీద మట్టిబోనం ఎత్తు కుంటారని, ఇది కుల వృత్తుల మీద ఆధార పడుతున్న కుమ్మర్లకు ఆర్థికంగా సాయ పడు తుందని కుమ్మర్ల అన్నారు. అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని, అందులో భాగంగా హెచ్ ఎండిఏ గ్రౌండ్స్ హై మాక్స్ పక్కన నిర్వహించిన బీసీ కుల వృత్తుల మేళలో కూడా కుమ్మర్ల కుండలు పెట్టటం జరిగిందని తెలిపారు. ఉగాది నాడు కుండచాయ్ కప్పు, మట్టి వాటర్ బాటిల్ వంటి మట్టి వస్తువులను అందరికీ అందచేశామని, దీనివల్ల మట్టి వస్తువులకు ఎంతో ప్రచారం జరిగిందని పేర్కొన్నారు. కుమ్మర్ల వృత్తి రక్షణకు రాబోయే కాలంలో గుజరాత్ లో ఉన్న సాంకేతికత తెలుసుకోవటానికి ప్రతినిధులను పంపి వారి ద్వారా ఇక్కడ కూడా శిక్షణ ఇప్పిస్తామని స్పష్టం చేశారు. కుమ్మర్లకు మారుతున్న కాలానికి కుమ్మర్ల తొలి బోనం జాతర సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత పెరిగే విధంగా యాంత్రీకరణ చేస్తూ శిక్షన ఇవ్వటానికి ప్రభుత్వం కృషి చేస్తోందని, ఇది కుమ్మర్లు ఆర్థికంగా ఎదగటానికి ఎంతో ఉపయో గపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్ ప్రజలు అన్ని గ్రామా ల హైదరాబాద్ ప్రజలు అన్ని గ్రామా ల నుండి చుట్టాలను పిలుచుకుని ఆషాఢ మాస బోనాల ఉత్స వాలు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. ఈ వేడుకలలో ఫిషరీస్ కార్పోరేషన్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్, కవాడిగూడ కార్పోరేటర్ రచనశ్రీ, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో ఐదు పులులు అనుమానాస్పద స్థితిలో మృతి

**కర్ణాటక** లోని ప్రసిద్ధ మలె మహదేశ్వర వన్యప్రాణి అభయారణ్యంలో ఇటీవల వెలుగుచూసిన విషాదకర ఘటన. ఒక తల్లి పులి, దాని నాలుగు పిల్లలు అనుమా నాస్పదంగా మృతి చెందాయి. ఈ దుర్ఘటనకు విషప్రయోగమే ప్రధాన కారణమై ఉండవచ్చన్న అను మానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత స్థాయి విచారణను ఆదేశించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. సంఘటన పూర్తి వివరాలు: చామరాజనగర్ జిల్లాలోని మలె మహదేశ్వర హిల్స్ పరిధిలోని హుగ్యం రేంజ్, కథనం ప్రకారం అడవి సమీపంలో మేస్తున్న ఒక ఆవును ఈ పులి చంపి, దాని కళేబరాన్ని అడవిలోకి లాక్కెళ్లింది. ఆవు కళేబరాన్ని గమనించిన స్థానిక పశువుల కాపరులు, ప్రతీకారంతో దానిలో విషం కలిపి ఉండవచ్చని భావిస్తున్నారు. అనంతరం ఆ కళేబరాన్ని తినడానికి వచ్చిన తల్లి పులి, దాని పిల్లలు విష ప్రభావంతో మృత్యువాత పడి ఉంటాయని అంచనా వేస్తున్నారు. విచారణ, చర్యలు: అటవీ శాఖ, పోలీస్ శాఖలు సంయుక్తంగా ఈ ఘటనపై విచారణ చేపట్టాయి. పులి చంపిన ఆవు కళేబరాన్ని స్వాధీనం చేసుకున్న అధికారులు, దాని యజమానిని



గుర్తించేందుకు శుక్రవారం గాలింపు చర్యలు ప్రారంభించారు.

>> 2

## ఇప్పటి నుంచి బైకర్లకు కూడా టోల్ చార్జీలు

**జులై 15, 2025 నుండి జాతీయ రహదారులపై ద్వి చక్ర వాహనాలకూ టోల్ చార్జీలు వసూలు చేయబడ నుండగా, ఈ కొత్త విధానం ద్విచక్ర వాహనదారుల్లో ఆందోళన సృష్టించింది. ఫాస్ట్ ట్యాగ్ ద్వారా టోల్ చెల్లిం చడం తప్పనిసరి అవుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ మార్పు ద్వారా మౌలిక సదుపాయాల నిర్వహణకు నిధులు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నది.**




## విశాఖపట్నంలో కాగ్నిజెంట్ నూతన ఐటి క్యాంపస్ 8000 ఉద్యోగాలు సృష్టి

**కాగ్నిజెంట్ 22 ఎకరాల్లో విశాఖపట్నంలో కొత్త ఐటి క్యాంపస్ ఏర్పాటు చేయబోతుంది. 1583 కోట్ల పెట్టుబడితో 2026 నుంచి కార్యకలాపాలు ప్రారంభించి 8000 మందికి ఉద్యోగావకాశాలు కల్పించనుంది. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ రంగంలో ఇది పెద్ద అవకాశాలను సృష్టించనుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో ఈ క్యాంపస్ 2029 నాటికి పూర్తి స్థాయిలో పనిచేయనున్నది.**



# కర్ణాటకలో ఐదు పులులు అనుమానాస్పద స్థితిలో మృతి

>> **కర్ణాటకలో** జాతీయ పులుల సంరక్షణ ప్రాధికార సంస్థ (ఎన్‌టీసీఏ) మార్గదర్శకాల ప్రకారం, పులి పిల్లలకు శుక్రవారం, తల్లి పులికి గురువారమే పోస్టుమార్టం పూర్తి చేశారు. బి.వై. విజయేంద్ర స్పందన: కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర ఈ ఘటనపై తీవ్రంగా స్పందించారు. మహదేశ్వరుని వాహనంగా పులిని పూజించే పవిత్ర మలె మహదేశ్వర కొండల్లో ఒకేసారి ఐదు పులులు మరణించడం అత్యంత అమానుషం, దిగ్భ్రాంతికరం" అని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విష ప్రయోగమే ఈ మరణాలకు కారణమైతే, ఇది అత్యంత హేయమైన, ఖండించదగిన చర్య అని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన దర్యాప్తు బృందం నిజానిజాలను త్వరితగతిన నిగ్గు తేల్చి, నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని, అటవీ సరిహద్దు గ్రామాల ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటనపై మంత్రి ఈశ్వర్ ఖండ్రే స్పందిస్తూ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రే ఈ సంఘటనపై స్పందిస్తూ, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) ఆధ్వర్యంలో విచారణకు ఆదేశించామని, మూడు రోజుల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపారు. దేశంలోనే పులుల సంఖ్యలో కర్ణాటక (563) రెండో స్థానంలో ఉందని, ఇలాంటి రాష్ట్రంలో ఈ ఘటన జరగడం చాలా బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మలె మహదేశ్వర అభయారణ్యం గురించి: ఈ అభయారణ్యం సుమారు 906 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉంది. ఇది పులులు, ఏనుగులు, చిరుతలు, గొర్రెలు, హరిణాలు, బట్టమేకలు వంటి అనేక అరుదైన వన్యప్రాణులకు నివాసంగా ఉంది. తక్కువ సంఖ్యలో మాత్రమే కనిపించే కొన్ని రకాల తక్కువ సంఖ్యలో మాత్రమే కనిపించే కొన్ని ఇక్కడ సులభంగా కనిపిస్తాయి. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఈ అభయారణ్యం పర్యాటకంగా కూడా ప్రసిద్ధి చెందింది.

# దేశంలో దౌత్యనీతి పూర్తిగా దెబ్బతిన్నది : జైరామ్ రమేశ

**కేంద్రంలోని** ఎన్డీఏ సర్కారు తీరుపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఎంపీ జైరామ్ రమేశ్ మరోసారి మండిపడ్డారు. ముఖ్యంగా భారత విదేశాంగ శాఖ వైఖరిపై తీవ్ర విమర్శలు చేశారు. దారితప్పిన దారితప్పిన దారితప్పిన భారతదేశ దౌత్యనీతి ని సరిచేయడానికి విదేశాంగ శాఖ తగిన సలహా ఇవ్వాలన్నారు.దేశంలో దౌత్యనీతి పూర్తిగా దెబ్బతిన్నదని జైరామ్ రమేశ్ ఆరోపించారు. భారత్‌తో పెద్ద ట్రేడ్ డీల్ కుదరబోతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ ట్రంప్ అన్నారని, ఆ ట్రేడ్ డీల్ ఏమిటో విదేశాంగ శాఖ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారత్‌పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని తానే కుదిర్చానని ట్రంప్ మాటిమాటికి చెబుతున్నా విదేశాంగ శాఖ ఎందుకు ఖండించడం లేదని ప్రశ్నించారు. చరిత్రను తవ్వడం ఏం లాభం భారత ప్రభుత్వం దేశ దౌత్యనీతిని గాడిన పెట్టాలని, అందుకు విదేశాంగ శాఖ కృషి చేయాలని జైరామ్ రమేశ్ అన్నారు. ముందుగా చేయాల్సిన ఆ పని చేయకుండా 50 ఏళ్ల క్రితం నాటి చరిత్రను తవ్వడంతో ఏం లాభమని ప్రశ్నించారు. ఈ ఏడాది జూన్ 25 నాటికి దేశంలో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ



విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా అధికార బీజేపీ సంవిధాన్ హత్యా దివస్ నిర్వహించడంపై జైరామ్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.


# సిట్ కస్టడీకి కాకాణి

**ఆంధ్రప్రదేశ్** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేరు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. గ్రావెల్ అక్రమ రవాణా కేసులో కీలక నిందితుడిగా పేర్కొన్న ఆయనను తాజాగా సిట్ అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఇప్పటికే నెల్లూరు సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న కాకాణిని వైద్య పరీక్షల అనంతరం కృష్ణపట్నం పోర్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ ఆయనను సిట్ విచారించనుంది. రెండు రోజుల పాటు విచారణ ఈ రోజు (జూన్ 25) నుంచి రేపటివరకు రెండు రోజుల పాటు సిట్ అధికా రులు కాకాణిని విచారించనున్నారు. గ్రావెల్ అక్రమ రవాణాకు సంబంధించిన ఆధారాలు, కాంట్రాక్టులు, సంబంధిత వ్యక్తుల వివరాలు, అలాగే ఎలాంటి అధికార బద్నాముకు పాల్పడ్డారా అనే కోణాల్లో అధికారుల ప్రశ్నలు సాగనున్నాయి. కేసు విచారణలో కీలక మలుపుగా ఈ కస్టడీ మారే అవకాశం కనిపిస్తోంది. ఫోర్జరీ ఆరోపణలపై విచారణ ఈ కేసులో కాకాణి గోవర్ధన్ రెడ్డి తి2 నిందితుడిగా ఉన్నారు. ఎంపీ మాగుంట శ్రీనివాసులును లక్ష్యంగా చేసుకుని ఫోర్జరీ సంతకాలు చేసి వివిధ డాక్యుమెంట్లను తయారు చేసినట్లు కేసు నమోదు అయింది. ఇప్పటికే ఈ కేసులో పలు మలుపులు తిరుగుతున్న తరుణంలో, కాకాణి కస్టడీ విచారణతో మరిన్ని నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. అధికార దుర్వినియోగం, రాజకీయ ప్రయోజనాల కోసమని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న ఈ వ్యవహారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.



# హై కోర్టులో జగన్ కు బిగ్ రిలీఫ్

**ఆంధ్రప్రదేశ్‌లో** ఇటీవల సంచలనం సృష్టించిన గుంటూరు కారు ప్రమాదం కేసులో, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి హైకోర్టు తాత్కాలిక ఊరట కల్పించింది. గుంటూరు సమీపంలో ఓ వృద్ధుడు సింగయ్య ప్రమాదవశాత్తు జగన్ ప్రయాణిస్తున్న కాన్వాయ్ కారుకు ఢీకొని మరణించిన ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో జగన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలను నిందితులుగా పోలీసులు నమోదు చేయడంతో రాజకీయంగా పెద్ద దుమారం రేగింది. జూన్ 18న జరిగిన ఘటన నేపథ్యం జూన్ 18వ తేదీన వైఎస్ జగన్ పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని రెంటపాళ్లలో పర్యటించారు. ఈ క్రమంలో గుంటూరు సమీపంలో జగన్ కాన్వాయ్ వెళుతోంది. సింగయ్య అనే వృద్ధుడు ప్రమాదవ శాత్తు జగన్ కారు కిందపడి ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల స్పందన - కేసు నమోదు ఈ ఘటనపై నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు పోలీసులు. వైఎస్ జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, పీఏ నాగేశ్వర్‌రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిని నిందితులుగా చేర్చారు. పిటిషన్లు - హైకోర్టు తీర్పు ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ, జగన్‌తోపాటు పై నలుగురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును క్వాష్ చేయాలంటూ వీరంతా వేర్వేరుగా హైకోర్టును ఆశ్రయించారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి తాత్కాలికంగా ఊరట లభించింది. సింగయ్య మృతి కేసులో వైఎస్ జగన్



వేసిన పిటిషన్‌పై విచారణను జూలై 1కి వాయిదా వేసింది హైకోర్టు. అప్పటివరకు ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు, సింగయ్య మృతికి కారణమైన జగన్ కారును అధికారులు పరిశీలించారు. కారును తనిఖీ చేసిన రవాణాశాఖ అధికారులు మరోవైపు పల్నాడు జిల్లా పర్యటనలో వైఎస్ జగన్ ప్రయాణించిన కారును తనిఖీ చేశారు రవాణాశాఖ అధికారులు. జగన్ కారు ఢీకొని వృద్ధుడు సింగయ్య మృతి చెందడంతో. ఇప్పటికే కారును స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. గుంటూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో కారు ఫిట్‌నెస్‌ను పరిశీలించారు. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. అప్పటివరకూ తొందరపాటు చర్యలు తీసుకోవద్దని అధికారులను కోర్టు ఆదేశించింది.

# విమాన ప్రమాదం.. ఐరాస ఏవియేషన్ దర్యాప్తుకు నో చెప్పిన భారత్

**జూన్ 12న అహ్మదాబాద్‌లో** జరిగిన ఎయిర్ ఇండియా బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ విమాన ప్రమాదంలో 275 మంది మరణించడం దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. గత దశాబ్ద కాలంలో ఇదే అత్యంత ఘోరమైన విమాన ప్రమాదం కావడంతో అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించింది. ఈ ప్రమాదంపై దర్యాప్తు కొనసాగుతుండగా, ఐక్యరాజ్యసమితి (ఐరాస) విమానయాన సంస్థ, అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ దర్యాప్తులో సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. సాధారణంగా, ప్రమాదం జరిగిన దేశం అభ్యర్థించినప్పుడే సహాయం అందిస్తుంది. కానీ ఈసారి అందుకు భిన్నంగా, స్వచ్ఛందంగా తమ పరిశీలకుడిని పంపడానికి ముందుకొచ్చింది.అయితే, భారత ప్రభుత్వం ఐసిఏఓ ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించింది. దర్యాప్తులో తమ పరిశీలకుడిని చేర్చుకోవాలన్న ఐసిఏఓ విజ్ఞప్తిని అంగీకరించేది లేదని స్పష్టం చేసింది. తమ పరిశీలకుడికి కనీసం పరిశీలన హోదా అయినా ఇవ్వాలని ఐసిఏఓ కోరగా, భారత అధికారులు అందుకు నిరాకరించినట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ పరిణామంపై దర్యాప్తునకు నేతృత్వం వహిస్తున్న భారత విమాన ప్రమాద దర్యాప్తు బ్యూరో గానీ, గానీ అధికారికంగా స్పందించలేదు. బ్లాక్ బాక్స్ డేటా విశ్లేషణలో గడువు మించిన ఆలస్యం : మరోవైపు, దర్యాప్తులో కీలకమైన బ్లాక్ బాక్స్‌ల డేటా విశ్లేషణలో జాప్యం జరగడంపై భద్రతా నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగిన మరుసటి రోజు (జూన్ 13) ఒక బ్లాక్ బాక్స్ లభించగా, రెండో సెట్‌ను జూన్ 16న గుర్తించారు. అయితే, ప్రమాదం జరిగిన సుమారు రెండు వారాల తర్వాత ఫ్లైట్ రికార్డర్ డేటాను డౌన్‌లోడ్ చేసినట్టు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ గురువారం అంగీకరించింది. అనెక్స్ 13గా పిలిచే అంతర్జాతీయ నిబంధనల ప్రకారం, భవిష్యత్తులో ఇలాంటి



ప్రమాదాలను నివారించేందుకు వీలుగా ఫ్లైట్ రికార్డర్ల డేటాను ఎక్కడ విశ్లేషించాలనే దానిపై తక్షణమే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కానీ భారత అధికారులు ఈ విషయంలో చాలా ఆలస్యం చేశారని, దర్యాప్తు పురోగతిపై కనీస సమాచారం కూడా ఇవ్వడం లేదని నిపుణులు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం కేవలం ఒక్కసారి మాత్రమే మీడియా సమావేశం నిర్వహించి, ప్రశ్నలకు తావివ్వకుండా ముగించడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూరుస్తోంది. ఐసిఏఓ పరిశీలకునికి భారత్ నో" చెప్పిన నేపథ్యం ఈ విమర్శలపై పేరు చెప్పడానికి ఇష్టపడని పౌర విమానయాన శాఖ అధికారి ఒకరు స్పందించారు. తాము అన్ని నిబంధనలను పాటిస్తున్నామని, ముఖ్యమైన పరిణామాలను ఎప్పటికప్పుడు మీడియాకు తెలియజేస్తున్నామని ఆయన వివరించారు.

# ఎట్టకేలకు కల్కి 2 విడుదల నెల చెప్పిన నిర్మాత

**యంగ్ రెబల్ స్టార్** ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఒకదాని తర్వాత ఒకటిగా భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి, బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నాడు. ముఖ్యంగా సలార్, కల్కి వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్‌తో ప్రభాస్ ఇమేజ్ మరింత పెరిగింది. ప్రస్తుతం అతను చేతిలో ఉన్న చిత్రాలలో రాజాసాబ్, హను రాఘవపూడి దర్శకత్వంలో ఒక సినిమా, మరియు సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో "స్పిరిట్" వంటి భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ సినిమాలన్నీ ప్రభాస్ కెరీర్‌కు మరింత బూస్ట్‌ను ఇవ్వడం ఖాయంగా కనిపిస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రాజాసాబ్ చిత్రీకరణలో నిమగ్నమై ఉన్నాడు. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో ప్రభాస్ సరికొత్త లుక్‌లో కనిపించ బోతున్నాడని, ఇది ప్రేక్షకులకు విభిన్నమైన అనుభూతిని ఇస్తుందని చిత్ర యూనిట్ చెబుతోంది. ఈ సినిమాతో పాటు, డైరెక్టర్ హను రాఘవపూడి దర్శకత్వంలోనూ ప్రభాస్ ఒక ప్రాజెక్ట్ చేస్తున్నాడు. హను రాఘవపూడి "అందాల రాక్షసి" సినిమాతో దర్శకుడిగా పరిచయమయ్యారు. మణిరత్నం స్టైల్‌లో తెరకెక్కిన ఆ సినిమా అప్పట్లో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది.



# తెలంగాణలో రాబోయే మూడు రోజులు వర్షాలు..

**తెలంగాణలో** ప్రజలను వాతావరణ శాఖ ముఖ్య హెచ్చరిక జారీ చేసింది. వాయువ్య బంగాళా ఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలతో, రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ శాఖ తాజాగా హెచ్చరికలు జారీ చేసింది. రానున్న 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశముండడంతో,వచ్చే మూడు రోజుల పాటు తెలంగాణలో వర్షాల ప్రభా వం కనిపించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాలు: వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారం ప్రకారం, ప్రత్యేకించి కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని పేర్కొంది. వీటిలో కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు కూడా వీస్తాయని హెచ్చరించింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో పైన పేర్కొన్న ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో పైన పేర్కొన్న ఐదు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది.ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు: వాతావరణ శాఖ సూచించిన ప్రకారం, ప్రజలు తమ ప్రాంతీయ వాతావరణ సూచనలను గమనించాలి.

# కాంగ్రెస్ పై జైశంకర్ ఘాటు వ్యాఖ్యలు



**దేశంలో** విధించిన అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)కి ఒకే ఒక కుటుంబం కారణమని, కేవలం అధికారం కోసం ఆ పార్టీ ఎంతకైనా తెగిస్తుందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమర్జెన్సీ విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఆనాటి నిర్ణయం దేశ ప్రజల ప్రాథమిక హక్కులను తీవ్రంగా కాలరాసిందని గుర్తుచేశారు. ఈ చీకటి అధ్యాయం దేశ చరిత్రలో ఒక చేదు నిజంగా మిగిలిపోయిందని, అప్పటి కాంగ్రెస్ నాయకత్వం తన స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని బలి చేసిందని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు. ఎమర్జెన్సీ అనేది కేవలం ఒక చారిత్రక సంఘటన మాత్రమే కాదని, భవిష్యత్ తరాలు స్వేచ్ఛ విలువను అర్థం చేసుకోవడానికి ఒక గుణపాఠం అని ఆయన నొక్కి చెప్పారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం తన కుర్చీని కాపాడుకోవడానికే ఎమర్జెన్సీని అస్త్రంగా వాడుకుందని జైశంకర్ ఆరోపించారు. కాంగ్రెస్ హయాంలో పెరిగిపోయిన అవినీతి, అధిక ద్రవ్యోల్బణం కారణంగా ప్రజాదరణ గణనీయంగా తగ్గిపోయిందని ఆయన విశ్లేషించారు. ఈ ప్రతికూల పరిస్థితుల్లో తమ అధికారాన్ని నిలబెట్టుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఎమర్జెన్సీని ఒక రాజకీయ ఆయుధంగా ఉపయోగించిందని ఆయన పేర్కొన్నారు. అంతర్గత భద్రతకు ముప్పు వాటిల్లిందనే కారణంతో 1975 జూన్ 25న నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఎమర్జెన్సీని ప్రకటించారు. కానీ అసలు కారణం తమ అధికారాన్ని, తమ కుర్చీని నిలబెట్టుకోవడమే" అని జైశంకర్ అన్నారు.


# టిప్పర్ టైర్ల కింద నలిగిన పసి ప్రాణం

**హైదరాబాద్** నగరం మల్లంపేట ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదం ప్రతి ఒక్కరినీ కన్నీరు పెట్టిస్తున్న సంఘటనగా మారింది. స్కూల్‌కి వెళ్లే సమయంలో మృతి చెందిన ఒకటో తరగతి విద్యార్థి అభిమన్యు రెడ్డి మరణం పట్ల స్థానికులు తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషాద ఘటన తల్లిదండ్రులకు మాత్రమే కాక, చూసే ప్రతి ఒక్కరికీ జీవితంలో ఎన్నడూ మరిచిపోలేని బాధను కలిగించేలా ఉంది. ప్రమాదం ఎలా జరిగిందంటే? ఉదయాన్నే తల్లి తన బిడ్డను స్కూల్‌కి తీసుకెళ్తుండగా, వారు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనం (టూవీలర్) ఓ టిప్పర్ లారీని ఓవర్‌టేక్ చేయబోయి టూవీలర్ అదుపుతప్పింది. టిప్పర్ అంచుకి టూవీలర్ తాకడంతో తల్లీకొడుకులు కిందపడిపోయారు. టైర్ కింద పడిపోయిన బాలుడు అభిమన్షు రెడ్డి స్పాట్‌లోనే మృతి చెందాడు. తల్లిదండ్రుల ఆవేదన.. కన్నీటి నదిగా మారిన రోడ్డు ప్రమాదం జరిగిన అనంతరం తల్లి షాక్‌కు లోనయ్యింది. యాక్సిడెంట్ ఎలా జరిగిందో ఏం జరిగిందో ఆ తల్లికి కూడా అర్థం కాలేదు. కిందపడిన పిల్లాడిని ఒళ్లోకి తీసుకుబోయి షాకైపోయింది. టిప్పర్ టైర్ ఆ పిల్లాడి తలపై నుంచి వెళ్లడంతో నుజ్జునుజ్జయిపోయింది. బాలుడిని ఎత్తుకున్న తల్లి క్షణం పాటు పొత్తిళ్లలో పొదివి పట్టుకుంది కానీ నిర్జీవం గా వేళ్లాడి పోతున్న పిల్లాడిని చూసి తట్టుకో లేక గుండెలు పగిలేలా కన్నీరు పెట్టింది. కాసేపటికి స్పాట్‌కి చేరు కున్న తండ్రి వేదన కూడా వర్ణనాతీతం కొడుకుని కోల్పోయిన షాక్ నుంచి ఇంకా వాళ్లు తేరుకోలేక పోతున్నారు. బలైన బాలుడు అభిమన్యు రెడ్డి ఈ విషాద ఘటనలో మృతి చెందిన బాలుడు పేరు అభిమన్యు రెడ్డి. స్థానిక స్కూల్‌లో బాబు అభిమాన్షు ఒకటో తరగతి చదువుతున్నట్లు పోలీసులు తెలిపారు. అరసెకను ఆగి ఉంటే ప్రాణం నిలబడేది ఊహించని ప్రమాదం జరిగినప్పుడు మనం చాలాసార్లు ఇలా అనుకునే ఉంటాం. ఇది కూడా అలాంటి ఘటనే రెప్పపాటులో జరిగిన ఘోరానికి పిల్లాడు బలైపోయాడు. మరికొద్ది నిమిషాలైతే స్కూల్‌కి వెళ్లిపోయేవాడు ఫ్రెండ్స్‌కి హాయ్ చెప్పేవాడు. అసెంబ్లీలో ప్లేయర్ చేసేవాడు. టీచర్ చెప్పే పాఠాలు వినేవాడు. కానీ



ఈలోపే ఊహించని విధంగా ముంచుకొచ్చిన మృత్యువు పిల్లాడిని మింగేసింది.

# డ్రగ్స్ నియంత్రణపై కఠిన చర్యలు ఉంటాయన్న సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్** రాష్ట్రాన్ని డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కఠినంగా ముందడుగు వేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో గంజాయిని ప్రోత్సహించిన విధానాలకు పునాది పడి యువత బానిసలైపోయిందని ఆయన మండిపడ్డారు. ఇప్పుడు ప్రభుత్వం చేతిలో శక్తివంతమైన వ్యూహం ఉందని, డ్రగ్స్ నాశ నానికి ఎటువంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. గంజాయి మాట కూడా వినిపించకూడదు" గుంటూరులో నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ డేవాకథాన్‌లో పాల్గొన్న సీఎం చంద్రబాబు, మాట్లాడుతూ రాష్ట్రంలో విద్వేశాలను రెచ్చగొడుతూ, గంజాయి బ్యాచ్‌కు అండగా నిలిచే వారికి తగిన గుణపాఠం చెబుతామని ఆయన అన్నారు. గంజాయి నిర్మూలన అనేది కేవలం ప్రభుత్వ బాధ్యతే మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతన అని ఆయన గుర్తుచేశారు. డ్రగ్స్ నిర్మూలనలో ప్రతిపక్షాలు కూడా కలిసి నడవాలని కోరారు. ఈగల్ - డ్రగ్స్ పై నిఘాకు ప్రత్యేక విభాగం డ్రగ్స్ మూలాలపై సాంకేతికంగా నిఘా పెట్టేందుకు ఈగల్ అనే ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు చంద్రబాబు చెప్పారు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తుపదార్థాలకు బానిసలై యువత తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎక్కడ డ్రగ్స్ మూలాలు కనిపించిన డేగ కన్ను వేసి ఉంచుతుందని తెలిపారు. యువత మత్తుపదార్థాల బానిసలవడం యువత మత్తుపదార్థాల బానిసలవడం దురదృష్టకరం రాష్ట్రంలో మళ్లీ ఎక్కడైనా గంజాయి, డ్రగ్స్ విక్రయిస్తే వారిపై కఠిన చర్యలతో పాటు వారి అస్తులు కూడా జప్తు చేస్తామని సీఎం హెచ్చరించారు.

# భారతదేశ చరిత్రలో మలినం వేసిన రోజు : 1975 ఎమర్జెన్సీ

**గుజరాత్** భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరపురాని వివాదాస్పద ఘట్టమైన ఎమర్జెన్సీ విధించి నేటికి సరిగ్గా 50 సంవత్సరాలు పూర్తవుతోంది. 1975 జూన్ 25వ తేదీ రాత్రి అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యా ప్తంగా పెను ప్రకంపనలు సృష్టించింది. అయితే, ఎమర్జెన్సీ విధింపునకు దారితీసిన పరిస్థితులు ఒక్కరోజులో ఏర్పడినవి కావు. కొన్ని నెలల పాటు దేశ రాజకీయాల్లో చోటుచేసుకున్న ఐదు ప్రధాన సంఘటనలు ఈ తీవ్ర నిర్ణయానికి కారణమ య్యాయి. ఆ కీలక పరిణామాలను ఓసారి పరిశీ లిద్దాం. గుజరాత్ ఆందోళనలు - విద్యార్థి ఉద్య మం నుంచి రాజకీయ భూకంపం 1973లో గుజరాత్‌లో హాస్టల్ ఫీజుల పెంపునకు వ్యతిరేకం గా విద్యార్థులు ప్రారంభించిన నిరసనలు రాష్ట్ర వ్యాప్తంగా ఉధృతరూపం దాల్చాయి. అప్పటి ముఖ్య మంత్రి చిమన్ భాయ్ పటేల్‌పై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆయన్ను చిమన్ చోర్" (చిమన్ దొంగ) అంటూ ప్రజలు నినాదాలు చేశా రు. పరిస్థితి అదుపు తప్పడంతో 1974 ఫిబ్రవరి లో ఇందిరా గాంధీ ప్రభుత్వం చిమన్‌భాయ్ పటే ల్ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రపతి పాలన విధించింది. ఈ ఘటన కేంద్ర ప్రభుత్వంపై వ్యతిరేకతకు బీజం వేసింది. బిహార్ జేపీ ఉద్యమం - సంపూర్ణ విప్లవానికి పిలుపు గుజరాత్ పరిణామాల స్ఫూర్తితో, బిహార్‌లోనూ ముఖ్యమంత్రి అబ్దుల్ గఫూర్‌కు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించారు. గాంధేయవాది, ప్రముఖ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ఈ ఉద్యమంలో పాలుపంచుకోవడంతో దీనికి మరింత బలం చేకూరింది.

# శృతి మించుతున్న ఆన్లైన్ ప్రేమలు నేరుగా వివాహిత ఇంటికి వచ్చిన పబ్జీ ప్రేమికుడు

**ఉత్తరప్రదేశ్** ఆన్‌లైన్ గేమ్‌లలో మొదలైన పరిచయాలు ఒక్కోసారి తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయి. సరిగ్గా ఇలాంటి ఘటనే ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లాలో చోటు చేసుకుంది. పబ్జీ ఆటలో ఏర్పడిన ప్రేమ కోసం ఓ వివాహిత ఏకంగా తన భర్తనే చంపుతానని బెదిరించడం రాష్ట్రవ్యాప్తంగానే కాకుండా, జాతీయ స్థాయిలోనూ తీవ్ర చర్చకు దారితీసింది. ప్రియురాలి కోసం వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించి వచ్చిన ప్రియుడు చివరికి పోలీసుల అదుపులోకి వెళ్లడం ఈ వ్యవహారంలో మరో ఆసక్తికర మలుపు. ఆధునిక సాంకేతికత, ఆన్‌లైన్ ఆటలు మనుషుల జీవితాలపై ఎంతటి ప్రభావాన్ని చూపుతున్నాయో, సంబంధాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఈ ఘటన స్పష్టం చేస్తోంది. వివరాల్లోకి వెళితే, ఉత్తరప్రదేశ్‌లోని బాందా జిల్లాకు చెందిన ఆరాధనకు 2022లో శీలు అనే వ్యక్తితో వివాహం జరిగింది. వీరికి ఏడాదిన్నర వయసున్న ఓ కుమారుడు కూడా ఉన్నాడు. గృహిణిగా ఇంటి వద్దనే ఉండే ఆరాధన, ఖాళీ సమయంలో పబ్జీ గేమ్‌కు అలవాటు పడింది. ఆటలో మునిగిపోయిన క్రమంలోనే, పంజాబ్ లోని లూధియానాకు చెందిన శివమ్ అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆటలో జట్టుగా ఆడుతూ, ఒకరికొకరు చాటింగ్ చేసుకుంటూ, ఈ పరిచయం క్రమంగా వ్యక్తిగత విషయాల పంచుకోవడానికి దారితీసింది. కొన్ని రోజులకే వారి మధ్య ఏర్పడిన సాన్నిహిత్యం ప్రేమగా మారింది. ఇద్దరూ తమ తమ వ్యక్తిగత జీవితాలను, భావోద్వేగాలను పంచుకోవడం మొదలు పెట్టారు. ఆరాధన తన భర్త శీలు తనను చిత్రహింసలకు గురిచేస్తున్నాడని, నిత్యం వేధిస్తు న్నాడని శివమ్‌కు తరచుగా చెప్పేది. ఆమె మాటలను నమ్మిన శివమ్, ఆమె పట్ల సానుభూతి పెంచుకున్నాడు. ప్రియురాలి కోసం వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం - ఇంట్లో గందరగోళం : ఆరాధన చెప్పిన మాటలతో ప్రభావితుడైన శివమ్, ఆమెను కలుసుకోవడానికి, ఆమెకు అండగా నిలవడానికి నిర్ణయించుకున్నాడు. లూధియానా నుంచి దాదాపు వెయ్యి కిలోమీటర్లు ప్రయాణించి, మహోబాలోని ఆరాధన నివాసానికి చేరుకున్నాడు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, అనుకోని అతిథిగా ఇంట్లో ప్రత్య క్షమైన శివమ్ ను చూసి ఆరాధన భర్త శీలు, అతని కుటుంబ సభ్యులు షాక్‌కు గురయ్యారు. శివమ్ రాకతో ఆ ఇంట్లో తీవ్ర గందం"గోళం చెలరేగింది. శివమ్ ఎవరు, ఎందుకు వచ్చాడు అని శీలు ప్రశ్నించగా, ఆరాధన శివమ్ తన ప్రియుడు అని, అతనితోనే జీవిస్తానని స్పష్టం చేసింది. ఈ అనూహ్య పరిణామంతో శీలు, అతని కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. భర్తను చంపుతానని బెదిరింపులు - పోలీసుల జోక్యం పరిస్థితి చేయి దాటి, గొడవ తారాస్థాయికి చేరుకుంది. తన ప్రేమకు భర్త అడ్డు వస్తున్నాడని భావించిన ఆరాధన, క్షణి"కావేశంలో సంచలనం సృష్టించిన మీరట్ మర్డర్ తరహాలో తన భర్తను 55 ముక్కలుగా నరికి చంపు తానని బెదిరించినట్లు పో లీసులు తెలిపారు. భార్య నోట వచ్చిన ఈ బెదిరిం పులతో శీలు తీవ్ర భయాం దోళనకు గురయ్యాడు. తన ప్రాణాలకు ప్రమాదం ఉందని భావించి, వెంటనే సమీపంలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శీలు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. శివమ్‌ను సెక్షన్ 151 కింద అదుపులోకి తీసుకుని, కోర్టులో హాజరుపరిచారు. అయితే, ఈ కేసులో మరో అనూహ్య మలుపు చోటు చేసుకుంది. ఆరాధన స్వయంగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి, తన భర్త తాగుబోతు అని, నిత్యం తనను వేధిస్తాడని ఆరోపిస్తూ, తాను శివమ్‌తోనే జీవిస్తానని స్పష్టం చేసింది. ఈ పరిణామంతో పోలీసులు సైతం విస్మయానికి గురయ్యారు. ప్రస్తుతం ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన ఆన్‌లైన్ సంబంధాల పర్యవసానాలను, వాటి వల్ల కుటుంబ సంబంధాలలో తలెత్తే సమస్యలను, సమాజంపై వాటి ప్రభావాన్ని మరోసారి







# త్వరలో నిజామాబాద్ లో పసుపు బోర్డు ప్రారంభించనున్న అమిత్ షా

**నిజామాబాద్** లో ప్రధాన కార్యాలయం ప్రారంభించనున్న అమిత్ షా దేశవ్యాప్తంగా పసుపు బోర్డు కార్యకలాపాలకు నిజామాబాద్ లో నేషనల్ హెడ్క్వార్టర్స్ను ఏర్పాటు చేయాలనీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయించటం గొప్ప విషయం అది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఈ కార్యాలయా.న్ని ఈనెల 29వ తేదిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ పసుపు బోర్డు ఏర్పాటు కోసం ఎంతోకాలంగా పోరాటాలు కొనసాగాయని, పలు రాజకీయ పార్టీలు పసుపు రైతులకు పలు హామీలు ఇచ్చినా అమలు కాలేదన్నారు. కానీ ప్రధాని నరేంద్ర మోడీ నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డును ప్రకటించారని తెలిపారు. నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు గౌరవంగా ఏర్పాటు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలతో పాటు మరికొన్ని రాష్ట్రాలూ తమ రాష్ట్రాల్లోని నేషనల్ హెడ్క్వార్టర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరనప్పటికీ నిజామాచారికి మంజూరు చేయడం గర్వకారణం అన్నారు. జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నిజామాబాద్ కు చెందిన రైతుని నియమించడం అభినందనీయం అన్నారు. జూన్ 29న హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంబించి, బోర్డు లోగోను ఆవిష్కరిస్తారని వివరించారు. అనంతరం రైతు సభలో ప్రసంగిస్తారని తెలిపారు. నిజామాబాద్ జిల్లా అనేక సంవత్సరాలుగా రైతు ఉద్యమాలకు కేంద్రబిందువుగా నిలిచిందని, ఇది రైతు చైతన్యానికి ప్రతీకగా మారిందన్నారు. గ్రామగ్రామాన రాజకీయాలకు అతీతంగా రైతులు సంఘాలుగా ఏర్పడి తమ సమస్యలపై పోరాడుతున్నారని, స్థానిక నాయకులు, ఎంపిల కోరిక మేరకు కేంద్రం జాతీయ పసుపు బోర్డును నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత రైతులకు గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. హిందూ సమాజంలో పసుపు పవిత్రతకు ప్రతీకగా నిలిచిందని, వేదకాలం నుంచే శుభకార్యాలలోను శాస్త్రీయ పద్ధతుల్లోను, ఆరోగ్య సంబంధిత అనేక అంశాలలోను పసుపు వినియోగంలో ఉందన్నారు. పసుపు బోర్డుతో రైతులకు మేలు, ఉపాధికి దోహదం: అమిత్ షా పసుపు పండించే రైతుల జీవితాల్లో వెలుగులు నింపడమే కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ప్రకటించిన ఉద్దేశ్యం అన్నారు. ఈ బోర్డు ద్వారా ప్రతి రైతుకు ప్రయోజనం కలగాలన్న దృష్టితో, రైతులంతా సమన్వయపూరితంగా కార్యాచరణను రూపొందించుకోవాలన్నారు. బోర్డు ప్రారంభం అనంతరం కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, అమిత్ షాతో పాటు ఇతర మంత్రులు, అధికారులతో కలిసి తదుపరి కార్యాచరణపై చర్చలు జరపనున్నారని తెలిపారు. పసుపు ధరలు పెరిగేలా. వ్యాల్యూయాడెడ్ ఉత్పత్తుల అభివృద్ధి ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగయ్యేలా చర్యలు తీసుకుంటాం అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతు గౌరవం పెరగాలన్నదే ఉద్దేశ్యమని, నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటుచేయడం ప్రధాని మోడీ పాలనలో తెలంగాణ రాష్ట్రానికి లభించిన ఒక అద్భుత బహుమతి అన్నారు. డి. శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. వారి జీవితంలో చివరి దశలో బిజెపికి దగ్గరయ్యారు. మాజీ మంత్రి డి. శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి జూన్ 29 న జరగనుందన్నారు. ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ ధర్మపురి ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించాలంటూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాని అభ్యర్థించడంతో పెద్ద మనసుతో అంగీకరించారు. జూన్ 29న రైతు సభకు వెళ్లే క్రమంలో డి. శ్రీనివాస్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

# భారత్‌అమెరికా బంపర్ వాణిజ్య ఒప్పందం?!

**వైట్‌హౌస్** వేదికగా ట్రంప్ ప్రకటన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్ తో భారీ వాణిజ్య ఒప్పందంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వైట్‌హౌస్‌లో ఇటీవల జరిగిన బిగ్ బ్యూటిఫుల్ ఈవెంట్ లో మాట్లాడిన ట్రంప్, భారత్‌తో ఒక గొప్ప ఒప్పందం త్వరలో కుదిరే అవకాశముందని బలమైన సంకేతాలు ఇచ్చారు. చైనాతో ఒప్పందం తర్వాత.. భారత్‌తో భారీ డీల్! ఇప్పటికే చైనాతో ఒక కీలక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకున్నామని గుర్తుచేసిన ట్రంప్, తదుపరి బిగ్ డీల్" భారత్‌తోనే జరిగే అవకాశం ఉందని చెప్పారు. ఈ వ్యాఖ్యలు ద్వైపాక్షిక సంబంధాల్లో కీలక మలుపుగా పరిగణించబడుతున్నాయి. ఢిల్లీలో ముగిసిన గోప్య చర్చలు జూన్ 10న ముగిసిన నాలుగు రోజుల సమావేశాల్లో, భారత్-అమెరికా వాణిజ్య ప్రతినిధులు గోప్యంగా చర్చలు జరిపారు. చర్చల ముఖ్యాంశాలు:పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ అవకాశాలు సుంకాల తగ్గింపు వాణిజ్య అవరోధాల తొలగింపు భారత వైపు నుండి వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన రాజేశ్ అగర్వాల్ బృందం చర్చల్లో పాల్గొనగా, అమెరికా తరపున వాణిజ్య ప్రతినిధి కార్యాలయ అధికారులు హాజరయ్యారు. లక్ష్యం: 500 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం ప్రస్తుతం భారత్-అమెరికా మధ్య వాణిజ్యం 190 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉంది. ఈ గణాంకాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకోవడమే ఈ చర్చల ప్రాథమిక లక్ష్యంగా భావిస్తున్నారు. ట్రంప్ వ్యాఖ్యల నేపథ్యంలో, ఈ వాణిజ్య ఒప్పందం గురించి త్వరలోనే



అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఇది ఇరు దేశాల ఆర్థిక సంబంధాలకు కొత్త దశను తీసుకురావచ్చని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి. అమెరికా తరఫున ఆ దేశ వాణిజ్య ప్రతినిధి కార్యాలయ అధికారులు, భారత్ తరఫున వాణిజ్య మంత్రిత్వ శాఖకు చెందిన రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలోని బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ఈ ఒప్పందం ద్వారా ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యాన్ని గణనీయంగా పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 190 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 2030 నాటికి 500 బిలియన్ డాలర్ల స్థాయికి చేర్చడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశమని సమాచారం.



# శ్రీశైలం గోతులపై ముగిసిన వీడియోగ్రఫీ సర్వే

**వైజాగ్** లో నివేదిక రూపొందించే పనిలో సిలైన్ ఆఫ్ షోర్ డైవింగ్ సంస్థ శ్రీశైలం ప్రాజెక్ట్ లోని ప్లంజ్ పూల్ వద్ద నీటి విడుదల వల్ల కలిగే కోత స్థాయిని అంచనా వేయడానికి పూణేలోని సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ సూచనల మేరకు విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న సిలైన్ ఆఫ్షోర్ డ్రైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చేపట్టిన వీడియోగ్రఫీ సర్వే గురువారం ముగిసింది. శ్రీశైలం జలాశయం భద్రతను బలోపేతం చేయడంలో భాగంగా, విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న సిలైన్ ఆఫ్షోర్ డైవింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు చెందిన 14 మంది నిపుణుల బృందం అత్యాధునిక పరికరాలతో ప్లాంజ్ పూల్ మరియు సిలిండర్లపై వీడియోగ్రాఫిక్ సర్వే చేశారు. ఈ సర్వే ద్వారా 2009 వరదల ప్రభావం, భవిష్యత్ ప్రమాదాలను గుర్తించి తగిన చర్యలు తీసుకునే ఉద్దేశంతో దీనిని జరిపారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ స్థితిని అంచనా వేసిన గుణాత్మక సర్వే పూర్తి శ్రీశైలం జలాశయం ప్లంజ్ ఫుల్ అధ్యయనం చేయడానికి 8 మంది డైయింగ్ టీమ్ 8 మంది హెల్పర్ల సహాయంతో 13 రోజులు నిర్వహించారు. కాంక్రీట్, ఉక్కు నిర్మాణాలకు జరిగిన నష్టాన్ని అర్థం చేసుకోవడానికి, ఆనకట్ట దీర్ఘకాలిక స్థిరత్వాన్ని నిర్ధారించడానికి అవసరమైన మరమ్మతులను ప్లాన్ చేయడానికి ఈ సర్వే చాలా కీలకమైనదని సిడబ్ల్యుపిఆర్ఎస్ బృందం తెలిపింది. పూల్(గొయ్యి) ఎంత మేర ఏర్పడిందనే దానిపై నీటి అడుగులోనే దాదాపు 10 రోజులుగా ఫోటో, వీడియోలు గ్రఫీని డైయింగ్ టీమ్ చేసిందని తెలిపారు. సర్వే ముగించి పూర్తి నివేదిక రూపొందించడానికి సిలైన్ ఆఫ్షోర్ డ్రైవింగ్ టీమ్ వైజాగ్ వెళ్లినది, ప్లంజ్ ఫుల్ సమగ్ర నివేదికను మూడు వారాలలో నీటిపారుదలశాఖ అధికారులకు అందించనున్న సర్వే టీమ్ తెలిపింది. శ్రీశైలంలో ఏప్రిన్ 169 మీటర్ల వద్ద ఉంటే ప్లంజ్ పూల్ 122 మీటర్ల వరకు ఉంది. అంటే ఏప్రాన్ కన్నా లోతుకు దాని సమాంతరంగా ఈ గొయ్యి ఏర్పడింది. అది విస్తరిస్తూ ఉంది. శ్రీశైలం పాజెక్టులో అత్యంత లోతైన ఫౌండేషన్ తొమ్మిదో బ్లాకులో 134 మీటర్ల వద్ద ఉంది. స్పిల్‌వే వద్ద నీటి ఉధృతి వల్ల ప్లంజ్ పూల్ లోతు పెరుగుదల, నిరంతర పర్యవేక్షణ కీలకం ప్రస్తుతం ప్లంజ్ పూల్ దాని కన్నా 12 మీటర్ల లోతులో ఉందని అధికారులు గుర్తించారు. ప్రస్తుతానికి ప్రమాదం లేదని డ్యాం భద్రతా నిపుణులు పేర్కొన్నా ప్లంజ్ పూల్ విస్తరించకుండా చర్యలు అవసరమని చెబుతున్నారు. స్పిల్ వే మీదుగా ఉధృతంగా వచ్చి పడే నీటి ప్రవాహం వల్ల తీవ్ర కోత ఏర్పడుతోంది. క్రమంగా గొయ్యి పెరుగుతోంది. 1984 లో ప్రారంభ దశలోనే ఈ సమస్యను గుర్తించారు. స్పిల్ వే ఫౌండేషన్ కు, ఏప్రాన్ కు నష్టం జరగకుండా చూడాలని భావించారు. ఏప్రాన్ పక్కనే స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేయాలని అప్పట్లో నిర్ణయించారు. అందుకు అనుగుణంగా 1.98 వ్యాసం, 18 మీటర్ల ఎత్తుతో 62 సిలిండర్లలో కాంక్రీటు నింపి 198587 సంవత్సరాల మధ్య వీటిని ఏర్పాటు చేశారు. ఆ సిలిండర్లలో 20 ధ్వంసమైనా వాటిని మార్చలేదు. దెబ్బతిన్న సిలిండర్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్లంజ్ పూల్ స్పిల్ వే ఫౌండేషన్. దాకా విస్తరించకుండా ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం 12 సిలిండర్లు పూర్తిగా, మరో 8 పాక్షికంగా ధ్వంసమయ్యాయి. ఏప్రిన్ లోకి రహదారి నిర్మించాల్సి ఉంది. స్పిల్ వే దిగువన కుడి, ఎడమ కొండ గట్లు సైతం జారిపోతున్నాయి. ఈ కొండల వాలుకు క్రీటింగు చేయాల్సి ఉందని కోత అంచనావేసే అధికారులు అభిప్రాయడుతున్నారు.

# చరిత్రలోకి శుభాంశు శుక్లా అడుగుపెట్టి




నింగిలోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడు యాక్సియం 4 మిషన్ విజయవంతం అమెరికా ప్రైవేట్ అంతరిక్ష సంస్థ యాక్సియం స్పేస్ చేపట్టిన 4ఎక్స్ విజయవంతంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం తో డాకింగ్ అయింది. ఈ మిషన్ స్పేస్ఎక్స్ డ్రాగన్ వ్యోమనౌక ద్వారా చేపట్టబడింది. శుభాంశు శుక్లా చరిత్ర సృష్టన ఈ మిషన్‌లో భారత్‌కు చెందిన శుభాంశు శుక్లాలో అడుగుపెట్టి చరిత్ర సృష్టించారు. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లోకి వెళ్లిన తొలి భారతీయుడు అన్న గౌరవాన్ని ఆయన సొంతం చేసుకున్నారు. డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్ ప్రయాణం ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా బుధవారం మధ్యాహ్నం డ్రాగన్ వ్యోమనౌక నింగిలోకి దూసుకెళ్లింది ప్రారంభంగా కన్నా తక్కువ కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. అనంతరం సాంకేతిక ప్రక్రియలు పూర్తిచేసిన తర్వాత, డాకింగ్ విజయవంతం తర్వాత కాసేపటికే వ్యోమగాములు లోకి ప్రవేశించారు. 14 రోజుల సుదీర్ఘ ప్రయోగ యాత్ర ఈ మిషన్‌లోని వ్యోమగాములు సుమారు 14 రోజులు లో గడిపి, పరిశోధనలపై దృష్టి సారించనున్నారు. వైద్య, శరీరచర్య, జీవశాస్త్రం, భౌతికశాస్త్రం తదితర రంగాల్లో అనేక ప్రయోగాలు ఈ సమయంలో జరుగనున్నాయి. అంతరిక్ష మిషన్‌లో ఇతర సభ్యులు శుభాంశుతో పాటు ఈ మిషన్‌లో భాగమయ్యిన అంతరిక్షగాములు: పెగ్గీ విట్సన్ (అమెరికా): మాజీ వ్యోమగామిస్లావోస్జ్ ఉజ్నాన్స్కీవిస్నీవ్‌స్కీ (పోలండ్) టిబర్ కపు (హంగరీ) భారత అంతరిక్ష చరిత్రలో మైలురాయి ఇప్పటివరకు ఆధ్వర్యంలో అంతరిక్షానికి వెళ్లిన వ్యక్తులు గణనీయంగా ఉండగా, ప్రైవేట్ మిషన్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో భారతీయుడి స్థానం చాటిచెప్పిన శుభాంశు శుక్లా యుక్తంగా అభినందించదగ్గ వాస్తవం. ఇదిలాఉండగా యాక్సియం 4 మిషన్ కింద శుభాంశు బ-ందం.. స్పేస్ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో బుధవారం మధ్యాహ్నం నింగిలోకి దూసుకెళ్లింది. ఫాల్కన్ 9 రాకెట్ దీన్ని రోదసిలోకి తీసుకెళ్లింది. ముందుగా డ్రాగన్ స్పేస్‌క్రాఫ్ట్‌ను కన్నా తక్కువ కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఆ తర్వాత వివిధ సర్దుబాట్లు, ప్రక్రియలు దాటి అది క్రమంగా ఐఎస్ఎస్‌ను చేరుకుంది. భారత్‌కు చెందిన శుభాంశు శుక్లా, పెగ్గీ విట్సన్ (అమెరికా), స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ విస్నీవ్‌స్కీ (పోలండ్), టిబర్ కపు (హంగరీ)లు లోకి వెళ్లారు.

# ఖమేనీపై హత్యాయత్నం?



ఇజ్రాయెల్ రక్షణ మంత్రి సంచలన వ్యాఖ్యలు యుద్ధం ముగిసినా మాటల దాడులు కొనసాగుతూనే.. ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య యుద్ధం ముగిసినప్పటికీ, ఆ దేశాల నేతల మధ్య మాటల యుద్ధం మాత్రం ఇప్పటికీ తారాస్థాయిలో కొనసాగుతోంది. తాజాగా ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఖమేనీని హత్య చేయాలని ప్రయత్నించాం: కాట్జ్ ఇజ్రాయెల్ సైన్యం ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా ఖమేనీ ని హత్య చేయాలని ప్రయత్నించిందని రక్షణ మంత్రి కాట్జ్ పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి ఖమేనీ మా పరిధిలో ఉంటే మేము ఆయన్ను హత్య చేసేవాళ్లం. మా టార్గెట్ స్పష్టంగా ఉంది. కానీ అలాంటి అవకాశం మాకు రాలేదు. ఇజ్రాయెల్ ఎవరి అనుమతికీ కట్టుబడి ఉండదు"ఖమేనీ హత్యకు అమెరికా మద్దతు ఇచ్చిందా? అనే ప్రశ్నపై స్పందిస్తూ, కాట్జ్ ఇలా అన్నారు: ఇజ్రాయెల్ తీసుకునే దేశం. మా చర్యలకు మేమే బాధ్యత వహిస్తాం. ఎవరి అనుమతి అవసరం లేదు. ఖమేనీపై హిట్లర్ పోలిక ఇజ్రాయెల్ మరో మంత్రి యోవ్ గాలంట్, ఖమేనీని ఆధునిక హిట్లర్" అని వ్యాఖ్యానించారు. ఇది ఖమేనీపై అత్యంత తీవ్ర వ్యాఖ్యగా పరిగణించబడుతోంది. భూగర్భ బంకర్‌లో దాక్కున్న ఖమేనీ ఇజ్రాయెల్ వైమానిక దాడులు ప్రారంభమైన తర్వాత ఖమేనీ తన కుటుంబంతో పాటు టెహ్రాన్‌లోని భూగర్భ బంకర్‌లో ఆశ్రయం తీసుకున్నారని సమాచారం. ఆ బంకర్‌లో ఖమేనీ కుమారుడు మోజ్తాబా ఖమేనీ కూడా ఉన్నట్టు వర్గాలు పేర్కొంటున్నాయి. టీవీ ప్రసారంలో ఘాటు హెచ్చరికలు యుద్ధం మొదలై ఆరు రోజులకు తర్వాత, జూన్ 19న ఖమేనీ తొలిసారిగా టీవీలో కనిపించారు. ఆ సందర్భంగా ఆయన:ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై క్షిపణి దాడి గురించి ప్రకటించారు ఇది అమెరికా ముఖంపై చెంపదెబ్బ," అని వ్యాఖ్యానించార ఇరాన్‌ను రెచ్చగొడితే, తీవ్రంగా ప్రతీకారం తీర్చుకుంటాం" అని హెచ్చరించారు. పరిస్థితులు ఉద్రిక్తంగా మారే సూచనలు ఈ వ్యాఖ్యలు ఇరాన్‌ఇజ్రాయెల్ మధ్య మరో రౌండ్ ఉద్రిక్తతకు దారితీయవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఖమేనీపై హత్య యత్నం ప్రకటనతో అంతర్జాతీయంగా తీవ్ర ప్రకంపనలు నెలకొంటున్నాయి. జూన్ 13వ తేదీన ప్రారంభమైన ఇజ్రాయెల్ వైమానిక దాడుల తర్వాత అతను ఇక్కడే ఆశ్రయం పొందాడని విశ్వసనీయ సమాచారం. యుద్ధం మొదలైన తర్వాత ఇరాన్ సుప్రీం నాయకుడు జూన్ 19న మొదటిసారిగా టీవీలో కనిపించారు. ఖతార్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై క్షిపణి దాడి చేసినట్లు ఖమేనీ ప్రకటించాడు. ఇరాన్ అమెరికా ముఖంపై చెంపదెబ్బ కొట్టిందని ఆయన టీవీలో చెప్పారు. రెచ్చగొడితే ఇరాన్ మరింత ప్రతీకారం తీర్చుకుంటుందని కూడా ఆయన హెచ్చరించారు.

## పూరీలో ఘనంగా ప్రారంభమైన జగన్నాథ రథయాత్ర



ప్రపంచంలోని అతిపెద్ద హిందూ ఉత్సవాలలో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన పూరీ జగన్నాథ రథయాత్ర 2025 జూన్ 27వ తేదీ శుక్రవారం నాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ రథోత్సవాన్ని ప్రత్యక్షంగా చూసేందుకు దేశవ్యాప్తంగా కాక విదేశాల నుంచీ లక్షలాది మంది భక్తులు పూరీ నగరానికి తరలివచ్చారు. దాంతో పూరీ వీధులు జనసంద్రంగా మారాయి. జై జగన్నాథ నినాదాలతో ఆ ప్రాంతమంతా భక్తిరసమయంగా మారిపోయింది. యాత్ర ప్రారంభం – ఆధ్యాత్మిక మహోత్సవం ఆషాఢ మాసం శుక్లపక్ష ద్వితీయ రోజున ఈ యాత్రను నిర్వహిస్తారు. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో భాగంగా, జగన్నాథ స్వామి తన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రతో కలిసి 12వ శతాబ్దానికి చెందిన ప్రధాన ఆలయం నుంచి గుండిచా ఆలయానికి యాత్రగా వెళ్తారు. పురాణాల ప్రకారం గుండిచా ఆలయాన్ని స్వామి వారి జన్మస్థలంగా భక్తులు విశ్వసిస్తారు. సుమారు 3 కిలోమీటర్ల మేర సాగే ఈ యాత్రలో భక్తులు జగన్నాథుడి రథమైన నందిఘోష్, బలభద్రుడి రథం తాళధ్వజ, సుభద్ర దేవి రథం ˘దర్పదళన్త్‌లను స్వయంగా లాగుతారు. భద్రతా ఏర్పాట్లు – అత్యున్నత స్థాయిలో భక్తుల భారీ భాగస్వామ్యం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర బలగాలు అప్రమత్తమయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఐదంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 200 ప్లాటూన్ల పోలీసు బలగాలతో పాటు, బీఎస్ఎఫ్, సీఆర్పీఎఫ్ వంటి కేంద్ర బలగాలకు చెందిన 8 కంపెనీలను మోహరించారు. ఈ ఏడాది యాత్ర కోసం పూరీ నగరం చుట్టూ సుమారు 10,000 మంది ఒడిశా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు, హోంగార్డులు విధుల్లో ఉన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా పర్యవేక్షణ కోసం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తున్నారు. ఈసారి భద్రతలో భాగంగా ఆధునిక సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు. ఉత్తరా స్క్వేర్ నుంచి పూరీ పట్టణం వరకు, అలాగే పూరీ నుంచి కోణార్క్ మార్గంలో దాదాపు 275 ఏఐ ఆధారిత సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ట్రాఫిక్, భక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించేందుకు తొలిసారిగా ఒక ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాన్ని కూడా నెలకొల్పారు.

# అమెరికాతో అణు చర్చలు అసంభవం: తేల్చేసిన ఇరాన్



అణు ఒప్పందంపై నిరాకరణ, ఖమేనీ ఘాటు హెచ్చరికలు అణు చర్చలకు తలూపని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ తాజాగా చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అమెరికాతో ఎలాంటి అణు చర్చలు జరిపే ఉద్దేశం లేదు, అని ఆయన స్పష్టం చేశారు. అలాగే అమెరికా ఇటీవల నిర్వహించిన వైమానిక దాడుల్లో గణనీయమైన నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. ఇరాన్ అణు కార్యక్రమం పునరుద్ధరణపై నిపుణులు అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలకు విరుద్ధంగా.!ఇదే సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, వచ్చే వారం టెహ్రాన్‌తో అణు చర్చలు జరుపుతాం, అని నాటో శిఖరాగ్ర సమావేశంలో పేర్కొన్నారు. అణుశక్తి కార్యక్రమం విరమించాలని ఒత్తిడి చేయడంలో భాగంగా, చమురుపై ఆంక్షలు సడలించే అవకాశం ఉన్నట్లు కూడా సంకేతాలు ఇచ్చారు. వైట్‌హౌస్ అధికారిక ప్రకటన అయితే ట్రంప్ వ్యాఖ్యల తర్వాత, వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లీవిట్ స్పందిస్తూ, ఇరాన్‌తో ప్రస్తుతం ఎలాంటి చర్చలు జరగడంలేదు, అని స్పష్టం చేశారు. అయితే ఖతార్‌తో మధ్యవర్తిత్వం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఖమేనీ ఘాటు హెచ్చరిక ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ మాట్లాడుతూ, అమెరికాను చాచి చెంపదెబ్బ కొట్టాం, అని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్‌పై విజయం సాధించామని, ఖతార్‌లోని అమెరికా బేస్‌పై క్షిపణులు విసిరామని వెల్లడించారు. ఇరాన్-ఇజ్రాయెల్ ఘర్షణలు: ఘోర పరిణామాలు జూన్ 13: ఇజ్రాయెల్, ఇరాన్ అణు స్థావరాలపై దాడులు ఇరాన్ కూడా ప్రతీకారంగా క్షిపణుల వర్షం కురిపించింది జూన్ 22: అమెరికా ప్రత్యక్షంగా యుద్ధంలోకి వచ్చి, ఇరాన్ అణు కేంద్రాలపై దాడి చేసింది తీరా జూన్ 25: ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించారు కాల్పుల విరమణకు అంగీకారం ట్రంప్ ప్రకటన అనంతరం, ఇరాన్ మరియు ఇజ్రాయెల్ రెండు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. ఇది తాత్కాలిక నిశ్చలతను తీసుకొచ్చినా, అణు చర్చల అంశంలో విభేదాలు కొనసాగుతున్నాయి. ఇరాన్ అణుశక్తిపై అమెరికా ఒత్తిడి పెరుగుతున్నా, ఇరాన్ అధికారికంగా చర్చలకు నిరాకరించడం వల్ల పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. దాదాపు 12 రోజులపాటు ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య భీకర ఘర్షణలు జరిగాయి. దీనితో పశ్చిమాసియాలో కల్లోల పరిస్థితులు ఏర్పడ్డాయి. జూన్ 13న ఇరాన్ లోని అణు స్థావరాలు, మిలిటరీ కమాండర్లు, శాస్త్రవేత్తలు లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేసింది. దీనికి ప్రతీకారంగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్ పై క్షిపణుల వర్షం కురిపించింది. అయితే జూన్ 22న ఇరాన్ లోని అణు స్థావరాలపై అమెరికా దాడి చేసి, నేరుగా యుద్ధంలోకి ప్రవేశించింది. అయితే అనూహ్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించారు. అనంతరం కాల్పుల విరమణకు ఇరాన్ ఇజ్రాయెల్ రెండూ అంగీకారానికి వచ్చాయి. ఇరాన్లో ప్రధాన వాతావరణంఖమేనీ (సుప్రీం లీడర్) కూడా చెప్పినట్టే, అమెరికాతో సంభాషణలు ఫలప్రదంగా ఉండవని, తద్వారా ఉన్నంత వరకూ డ్రాఫ్స్ జరగవని స్పష్టం చేశారు. పార్లమెంట్ కూడా ।తినితి (అంతర్జాతీయ కారణ శక్తి ఏజెన్సీ)తో సహకారం నిలిపివేస్తూ, శాంతియుత ఉరేనియం హక్కుపై గట్టి వైఖరిని ప్రదర్శించింది.

# ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత గూఢచారి సమాచారం చైనా నుంచి వచ్చింది: పాక్

పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ తరచూ ఏదో ఒక వివాదాస్పద వ్యాఖ్యలతో నిత్యం వార్తల్లో నిలుస్తూనే ఉంటారు. తాజాగా ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని ఉద్దేశిస్తూ ఖవాజా ఆసిఫ్ చేసిన అనుచిత వ్యాఖ్యలు పాకిస్తాన్‌లోనే తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. ఇలాంటి భాష వాడితే భారత్ తో చర్చలు ఎలా ముందుకు వెళ్తాయని పాకిస్తాన్ కు చెందిన మాజీ రాయబారి హుస్సేన్ హక్కానీ ఆసిఫ్‌పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ గురించి చైనా ఇంటెలిజెన్స్ సమాచారం పంచుకుందని ఆయన అంగీకరించడం తీవ్ర సంచలనంగా మారింది. తమకు చైనా సహకరించింది: ఖవాజా ఆసిఫ్ ఇదిలా ఉండగా.. ఆపరేషన్ సిందూర్ సమయంలో తమకు చైనా సహకరించిందంటూ ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు పెను సంచలనం సృష్టిస్తున్నాయి. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఖవాజా ఆసిఫ్.. స్వయంగా ఈ విషయాన్ని ఒప్పుకున్నారు. భారత వైమానిక రక్షణ వ్యవస్థ, క్షిపణులు, వైమానిక మార్గాలు, ఆపరేషన్ వంటి అంశాలపై



చైనాకు భారత్‌తో సమస్యలు ఉన్నాయని పాక్ రక్షణ మంత్రి తెలిపారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత. భారత్‌తో చైనాకు కూడా ఇబ్బందులు ఉన్నాయని.. పాక్‌తో ఇంటెలిజెన్స్ పంచుకోవడం చాలా సాధారణమని పేర్కొన్నారు. వ్యూహాత్మకంగా దగ్గరగా ఉండే రెండు దేశాల మధ్య ఇంటెలిజెన్స్ పంచుకోవడం సర్వసాధారణమేనని ఆయన సమర్థించుకోవడం తీవ్ర విమర్శలకు అవుతోంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. పాకిస్తాన్ తమ సరిహద్దులను అప్రమత్తంగా ఉంచుకుందని ఖవాజా ఆసిఫ్ తెలిపారు. సొంత దేశ ప్రజల నుంచే తీవ్ర విమర్శలు ఆపరేషన్ సిందూర్, పహల్గామ్ ఉగ్రదాడి సమయంలో ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు పాకిస్తాన్ అనుసరిస్తున్న వైఖరిని.. అంతర్జాతీయ సమాజానికి బట్టబయలు చేశాయి. పాకిస్తాన్ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చిందని ఆయన ఒప్పుకోవడం అప్పట్లో తీవ్ర దుమారం రేపింది. ఆ తర్వాత భారత్ చేసిన దాడుల గురించి పాక్ నేషనల్ అసెంబ్లీలో తప్పుడు ప్రకటనలు చేస్తూ దొరికిపోయిన ఖవాజా ఆసిఫ్.. సొంత దేశ ప్రజల నుంచే తీవ్ర విమర్శలు ఎదుర్కోవడం గమనార్హం.

వార్త

మనకు లభించే చిన్న అవకాశాలే భవిష్యత్తులో ఉన్నత శిఖరాల్ని చేరుస్తాయి.

- బెంజమిన్ ఫ్రాంక్లిన్

# ఈసారి చదరంగం కాదు రణరంగమే

## బిగ్‌బాస్ 9 ప్రోమో




తెలుగు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న పాపులర్ రియాలిటీ షో బిగ్‌బాస్ మరోసారి అభిమానుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. స్టార్ మా ఛానల్‌పై ప్రసారమయ్యే బిగ్‌బాస్ 9వ సీజన్‌ను ఈ సంవత్సరం ప్రేక్షకులు ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఇటీవల విడుదలైన అధికారిక ప్రోమో ద్వారా ఈసారి షో ఎలా ఉండబోతోందన్న దానిపై ఆసక్తికరమైన సంకేతాలు వచ్చాయి. ఈ సారి చదరంగం కాదు.. రణరంగమే" అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో షో ఉత్కంఠను రెట్టింపు చేసింది. ప్రోమో విడుదల: నాగార్జున మళ్లీ హోస్ట్‌గా బిగ్‌బాస్ షోకు హోస్ట్‌గా మళ్లీ అక్కినేని నాగార్జున వ్యవహరించనుండటం ఒక కీలక ఆకర్షణ. తనదైన శైలిలో కంటెస్టెంట్లతో వ్యవహరిస్తూ, వీకెండ్ ఎపిసోడ్లను రక్తి కట్టించడంలో ఆయన విజయం సాధించారు. మరోసారి ఆయన హోస్టింగ్‌లో బిగ్‌బాస్ హౌస్‌లో ఎలాంటి డ్రామా, వినోదం పండనుందోనని ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. బిగ్‌బాస్ హౌస్ – వ్యూహాల కంటే వ్యతిరేకతల పోరాటం!ఈసారి బిగ్‌బాస్ షో కాన్సెప్ట్ పూర్తిగా మారనుందనే అంచనాలు ఉన్నాయి. గత సీజన్ల మాదిరిగా కాకుండా ఈసారి పోటీ మరింత తీవ్రంగా ఉండనుందని చదరంగం కాదు.. రణరంగమే" అనే ట్యాగ్‌లైన్ స్పష్టం చేస్తోంది. వ్యూహాలు, ఎత్తుగడలతో సాగే ఆటలా కాకుండా, నిజమైన పోరాట క్షేత్రాన్ని తలపించేలా ఈ సీజన్ ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ ప్రకటనతో షోపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.కంటెస్టెంట్లపై ఊహాగానాలు ప్రతి సీజన్‌కి మించిన ఉత్కంఠ ఈసారి కంటెస్టెంట్ల విషయంలో నెలకొంది. సోషల్ మీడియాలో ఇప్పటికే అనేక మంది సెలబ్రిటీల పేర్లు చక్కర్లు కొడుతున్నాయి. యూట్యూబ్ క్రియేటర్లు, టీవీ నటులు, రాజకీయాల్లో చురుకైన వ్యక్తులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ సారి హౌస్‌లోకి వెళ్లే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. ప్రస్తుతం ఈ ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, కంటెస్టెంట్లు ఎవరనే దానిపై ఊహాగానాలు మొదలయ్యాయి.ప్రారంభ తేదీపై అంచనాలు ప్రోమో విడుదల కావడంతో షో ప్రారంభ తేదీపై సందేహాలు తొలగిపోయాయి. బిగ్‌బాస్ సీజన్ 9 ప్రారంభ తేదీని ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, ప్రోమో విడుదలతో షో సందడి మొదలైంది. త్వరలోనే షోకు సంబంధించిన మరిన్ని వివరాలు, కంటెస్టెంట్ల జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. ఈసారి రణరంగం లో ఎవరు నిలుస్తారు, ఎవరు గెలుస్తారనేది చూడాలి.

# రష్మిక కొత్త సినిమా పోస్టర్ చూశారా..?




రష్మిక మందన్న: విజయ పరంపరలో మైసా తో సరికొత్త అధ్యాయం!ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో అగ్రతారగా వెలుగొందుతున్న నటి రష్మిక మందన్న, వరుస హిట్లతో ఫుల్ జోష్ మీద దూసుకుపోతోంది. యానిమల్, పుష్ప 2, ఛావా వంటి చిత్రాలతో సరికొత్త రికార్డులు సృష్టించిన ఈ నేషనల్ క్రష్, ఇటీవలే విడుదలైన కుబేర చిత్రంతో తన ఖాతాలో మరో భారీ విజయాన్ని నమోదు చేసుకుంది. ఈ విజయాలతో పాటు, చేతినిండా సినిమాలతో క్షణం తీరిక లేకుండా గడుపుతోంది రష్మిక. తెలుగు, హిందీ భాషలలో బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో ప్రేక్షకులను అలరిస్తూ, తన అద్భుతమైన నటనకు ప్రశంసలు అందుకుంటోంది. రష్మిక క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. గత రెండు సంవత్సరాలుగా ఆమె నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సాధించాయి.కుబేర" తో మరో విజయం, అడుగులు ఆపని రష్మి! ఇటీవల విడుదలైన పుష్ప 2, ఛావా, సికందర్ వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన రష్మిక, కుబేర సినిమాతో మరో సక్సెస్ ను తన ఖాతాలో వేసుకుంది. ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నాగార్జున, ధనుష్ వంటి అగ్రతారలతో కలిసి రష్మిక నటించింది. ఈ చిత్రంలో తనదైన నటనతో మరోసారి విమర్శకుల ప్రశంసలు అందుకుని, తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. గర్ల్ ఫ్రెండ్, రెయిన్ వంటి చిత్రాల్లో కూడా నటిస్తూ, కొన్ని నెలలుగా ఈ సినిమాల షూటింగ్స్ లో బిజీగా ఉంది.మైసా" – రష్మిక సరికొత్త అవతారం!ఈ క్రమంలోనే, గురువారం (జూన్ 26, 2025) రష్మిక తన కొత్త సినిమాను ప్రకటించి, అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఈ సినిమాలో తాను సరికొత్తగా కనిపించనున్నట్లు ముందుగానే తెలియజేసిన ఆమె, తాజాగా ఈ సినిమా టైటిల్ పోస్టర్‌ను విడుదల చేసింది. రష్మిక మందన్న నటిస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్ పేరు మైసా". రవీంద్ర పూలే దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ఐదు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. తాజాగా విడుదలైన టైటిల్ పోస్టర్‌లో రష్మిక భయంకరమైన అవతారంలో కనిపించి, సినిమాపై మరింత ఆసక్తిని పెంచింది. ఈ చిత్రాన్ని అన్ ఫార్ములా ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మించనున్నారు.

# కనీసం ముగ్గురు పిల్లలను కనండి: ఎలాన్ మస్క్

అధిక సంతానం మంచిది కాదనే వాదనను టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ ఎప్పుడూ కూడా తప్పుబడుతుంటారు. తాజాగా ఆయన మరోసారి అదే వైఖరిని అనుసరించారు. ప్రస్తుతం అమెరికా లో జననాల సంఖ్య తగ్గుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే వివిధ సమస్యల వల్ల ప్రపంచంలో జననాల రేటు తగ్గుతోందని అన్నారు. దీన్ని నివారించాలంటే పిల్లల్ని కనగలిగేవారు కనీసం ముగ్గురిని కనాలని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ప్రపంచంలో జనాభా తగ్గుతుండటంతో సగటున ముగ్గురిని చెప్పిన ఫార్చ్యూన్ రిపోర్టును ఉటంకిస్తూ మస్క్ పోస్టు చేశారు.నా మాటలు నమ్మకపోతే, ఇంకో 20 ఏళ్లు వేచి చూడండి. నాగరికత ముప్పులో పడుతుంది.అని స్పష్టం చేశారు.జనాభా రేటు పడిపోతున్నది: నిపుణులు ఈ నివేదిక ప్రకారం చూసుకుంటే సంపన్న దేశాలైన అమెరికా, ఇటలీ, జపాన్ వంటి దేశాల్లో జననాల రేటు ఏటా తగ్గుతోందని దీనివల్ల జనాభా రేటు పడిపోతుందని నిపుణులు తెలిపారు. దీన్ని నివారించాలంటే సంతానం కనగలిగే మహిళలు కనీసం ముగ్గురిని కనాలని సూచించారు. ఈ క్రమంలోనే అమెరికా లాంటి దేశాల్లో జననాల రేటు తగ్గడం వల్ల నాగరికత పతనమయ్యే ప్రమాదం ఉందని ఎలాన్ మస్క్ అన్నారు. తన మాటలు నమ్మకపోతే మరో 20 ఏళ్లు వేచి చూడాలని తెలిపారు. భారత మహిళలు సగటున 5 మంది పిల్లలు కనేవారు తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి ఆందోళన ఇదిలాఉండగా ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న జనాభాపై ఐక్యరాజ్య సమితి కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచవ్యాప్తంగా సంతానోత్పత్తి రేటు క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్లు పేర్కొంది. వివిధ ఆరోగ్య సమస్యల వల్ల వందల మిలియన్ల మంది ప్రజలు తాము కొరుకున్నంతమంది పిల్లలను కనలేకపోతున్నట్లు తెలిపింది. సరైన భాగస్వామి దొరకకపోవడం, పిల్లలను పెంచేందుకు అధిక ఖర్చులు లాంటి విషయాలు దీనికి కారణమవుతున్నాయని వెల్లడించింది. ఇక సంతానోత్పత్తి రేటు తగ్గించడంలో భారత్ గణనీయమైన పురోగతి సాధించిందని గివినీశితి భారత ప్రతినిధి ఆండ్రియా తెలిపారు. 1970లలో భారత్‌లోని మహిళలు 5 మందిని కనేవారని.. ప్రస్తుతం ఆ సంఖ్య పడిపోయిందని చెప్పారు. ఎలాన్ మస్క్ చేసిన సూచన అంతర్జాతీయంగా పాజిటివ్, నెగటివ్ అభిప్రాయాలను రేపుతోంది. కానీ మస్క్ స్పష్టం చేస్తున్న విషయమేమిటంటే, భవిష్యత్ నాగరికతను నిలబెట్టుకోవాలంటే జననాల స్థిరీకరణ అవసరం అని.

# చుండూరు మారణకాండపై మూవీ ఓటీటీలోకి

చుండూరు మారణకాండ ఆధారంగా సంచలన చిత్రం 23 ఓటీటీల్లో సందడి ప్రయోగాత్మక చిత్రాలకే పేరుగాంచిన దర్శకుడు రాజ్ రాచకొండ మరోసారి తనదైన మార్క్ చూపిస్తూ ప్రేక్షకులను ఆలోచనలో పడేసే చిత్రంతో ముందుకొచ్చారు. మల్లేశం, 8 ఏఎయం మెట్రో లాంటి హృదయాన్ని తాకే కథల తర్వాత, ఈసారి ఆయన తీసుకొచ్చిన సినిమా పేరు 23. ఈ చిత్రం సామాజికంగా వివాదాస్పదమైన, భావోద్వేగభరితమైన, నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందింది. ప్రధానంగా 1991లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన చుండూరు మారణకాండ, 1993లో చిలకలూరిపేట బస్సు దహనం, 1997లో హైదరాబాద్ జూబ్లీహిల్స్ కార్ బాంబ్ దాడి వంటి ఘోరమైన సంఘటనలపై ఆధారంగా ఈ చిత్రం రూపొందింది. ఈ చిత్రంలో తేజ, తన్మయ, ఝాన్సీ కీలక పాత్రల్లో కనిపించగా, రానా దగ్గుబాటి నిర్మాణ సంస్థ స్పిరిట్ మీడియా ఈ సినిమాకు నిర్మాణ బాధ్యతలు చేపట్టింది. గత నెల 16న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందుకుంది. నిజ సంఘటనలను నిష్పాక్షికంగా, ఆవేశంతో కాకుండా, భావోద్వేగంతో చెప్పేందుకు దర్శకుడు రాజ్ రాచకొండ చేసిన ప్రయత్నం అభినందనీయంగా మారింది. ఇప్పుడు రెండు ఓటీటీల్లో (23) అమెజాన్ ప్రైమ్, ఈటీవీ విన్ విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇప్పటికే అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, తాజాగా మరొక ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అయిన ఈటీవీ విన్ లోనూ అందుబాటులోకి వచ్చింది. ప్రేక్షకులు ఇప్పటికే ఈ సినిమాలో చూపిన వాస్తవికత, పాత్రల లోతైన అభినయాన్నిప్రశంసిస్తున్నారు. ముఖ్యంగా సామాజిక వర్గాల మధ్య ఉన్న అసమానతలు,వ్యవస్థాపిత అవలంబనలు, న్యాయం కోసం జరిగే పోరాటాన్ని ఈ చిత్రం అత్యంత ఉద్వేగంగా చిత్రీకరించింది.నెరవేరని న్యాయం వెనక కథలు.. కొత్త కోణంలో దృష్టి 23 చిత్రం సాధారణంగా చూడబడే బాధితుల కథ కాకుండా, ఆ సంఘటనల వెనక ఉన్న హంతకుల జీవితం, వారి ఆలోచనలు, సంఘటనలవైపు వారి ప్రయాణాన్ని ఆవిష్కరించే విధానం ఈ సినిమాకు ప్రత్యేకతను ఇచ్చింది. దర్శకుడు రాజ్ రాచకొండ సమాజంలో జరిగే మారణకాండలు, దాడులు, వాటి ప్రేరకాలు, పర్యవసానాలు అన్నింటినీ వివేకంతో చిత్రీకరించారు.ఈ కథల్లో చనిపోయిన వారు ఎలా జీవితం కోల్పోయారు అనే దానికంటే, ఆ హత్యలు ఎందుకు జరిగాయి? అందులో పాలుపంచుకున్న వాళ్ల కథలు ఏమిటి? అనే ప్రశ్నల చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఇది సినిమా కథ మాత్రమే కాకుండా, మన చరిత్రలోని చేదు నిజాలను మనం మర్చిపోకూడదనే హెచ్చరిక కూడా.

# టీ20, టెస్ట్ క్రికెట్‌లో కొత్త నిబంధనలు ప్రకటించిన ఐసీసీ





**ప్రపంచ** క్రికెట్ పరిపాలనా సంస్థ అయిన ఐసీసీ, తాజా నిర్ణయాలతో క్రికెట్ ఓ కొత్త శకం ఆరంభించింది. క్రికెట్‌ను మరింత పారదర్శకంగా, వేగవంతంగా, సమయపాలనతో కూడిన ఆటగా మార్చే లక్ష్యంతో కీలక మార్పులు చేపట్టింది. ముఖ్యంగా టీ20 మరియు టెస్ట్ క్రికెట్ ఫార్మాట్లపై ప్రభావం చూపే విధంగా ఈ సంస్కరణలు రూపుదిద్దుకున్నాయి.టీ20లో పవర్‌ప్లే ఓవర్లకు ఖచ్చితమైన గణిత బేస్ ఇకపై కుదించిన టీ20 మ్యాచ్‌లలో పవర్‌ప్లే ఓవర్లను రౌండ్ ఫిగర్ కాకుండా, కచ్చితమైన లెక్కల ఆధారంగా నిర్ణయిస్తారు. ఇప్పటివరకు 8 ఓవర్ల మ్యాచ్‌కు మూడు ఓవర్ల పవర్‌ప్లే ఉండేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం 8 ఓవర్ల ఇన్నింగ్స్‌లో 2.2 ఓవర్లు మాత్రమే పవర్‌ప్లేగా ఉంటుంది. ఈ సమయంలో 30 గజాల సర్కిల్ బయట ఇద్దరు ఫీల్డర్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. ఈ మార్పుల వల్ల మ్యాచ్ నిడివి ఎంత ఉన్నా, ఫీల్డింగ్ పరిమితుల విషయంలో అన్ని జట్లకు సమాన అవకాశాలు లభిస్తాయని ఐసీసీ భావిస్తోంది. ఈ కొత్త పవర్‌ప్లే నిబంధనలు జూలై నుంచి అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు వర్తిస్తాయని ఐసీసీ స్పష్టం చేసింది.కొత్త పవర్‌ప్లే లెక్కల ప్రకారం:5 ఓవర్ల మ్యాచ్‌కు: 1.3 ఓవర్లు,6 ఓవర్ల మ్యాచ్‌కు: 1.5 ఓవర్లు,10 ఓవర్ల మ్యాచ్‌కు: 3.0 ఓవర్లు,12 ఓవర్ల మ్యాచ్‌కు: 3.4 ఓవర్లు,16 ఓవర్ల మ్యాచ్‌కు: 4.5 ఓవర్లు ఈ విధంగా పవర్‌ప్లే ఓవర్లపై స్పష్టత, సమర్థతను తీసుకొచ్చే ఈ నిర్ణయం జూలై 2025 నుంచి అన్ని అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లకు అమల్లోకి రానుంది.టెస్టుల్లో స్లో ఓవర్ రేట్‌కు చెక్ – స్టాప్ క్లాక్ వ్యవస్థ ప్రారంభం టెస్ట్ క్రికెట్, అంటే క్రికెట్ యొక్క సంప్రదాయ రూపం. టెస్ట్ క్రికెట్‌లో జట్లు తరచూ స్లో ఓవర్ రేట్‌తో సమయాన్ని వృథా చేస్తున్నాయన్న విమర్శల నేపథ్యంలో ఐసీసీ కఠిన చర్యలు చేపట్టింది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఇప్పటికే విజయవంతమైన"స్టాప్ క్లాక్" విధానాన్ని ఇప్పుడు టెస్టుల్లోనూ ప్రవేశపెట్టింది. 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) సైకిల్ నుంచే ఇది అమల్లోకి వచ్చింది.కొత్త నిబంధన ప్రకారం:ఒక్కో ఓవర్ పూర్తయిన తర్వాత 60 సెకన్లలోపు ఫీల్డింగ్ జట్టు తర్వాతి ఓవర్ ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి. మైదానంలో 0 నుంచి 60 వరకు లెక్కించే ఎలక్ట్రానిక్ క్లాక్‌ను ఏర్పాటు చేస్తారు.ప్రతి ఓవర్ పూర్తయిన 60 సెకన్లలోపు ఫీల్డింగ్ జట్టు తర్వాతి ఓవర్ ప్రారంభానికి సిద్ధంగా ఉండాలి" అని ఐసీసీ తన ప్లేయింగ్ కండిషన్స్‌లో పేర్కొంది. ఈ నిబంధనను ఉల్లంఘిస్తే ఫీల్డింగ్ జట్టుకు రెండుసార్లు హెచ్చరికలు జారీ చేస్తారు. మూడోసారి కూడా ఆలస్యం చేస్తే, బ్యాటింగ్ జట్టుకు 5 పరుగులు పెనాల్టీగా లభిస్తాయి. ఇన్నింగ్స్‌లో 80 ఓవర్లు పూర్తయ్యాక ఈ హెచ్చరికలు రీసెట్ అవుతాయి.ఉద్దేశపూర్వక షార్ట్ రన్‌లపై చర్య అంతేకాదు, ఆటలో ఉద్దేశపూర్వకంగా షార్ట్ రన్ తీసినట్లయితే, తర్వాతి బంతికి ఎవరు స్ట్రైక్ తీసుకోవాలో నిర్ణయించే హక్కు ఫీల్డింగ్ జట్టు కెప్టెన్‌కి ఇవ్వడం ద్వారా స్ట్రాటజిక్ న్యాయాన్ని తీసుకొచ్చారు. గాలేలో శ్రీలంక, బంగ్లాదేశ్ మధ్య ప్రారంభమైన టెస్ట్ సిరీస్‌తో ఈ కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి.

# కన్నప్ప సినిమా రివ్యూ!




తెలుగు సినిమా పరిశ్రమలో ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న చిత్రం, మోహన్ బాబు కలల ప్రాజెక్ట్ కన్నప్ప ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదల ప్రకటన నుంచి ట్రోలింగ్స్‌తో నిండిన ఈ సినిమాకు అనూహ్యంగా రిలీజ్ సమయంలో మంచి పాజిటివ్ బజ్ ఏర్పడింది. మరి ఈ బజ్ కు తగినట్టుగా కన్నప్ప ఉందా? భక్తిరస ప్రధాన చిత్రానికి మంచు విష్ణు న్యాయం చేశాడా? అనే విషయాలను ఇప్పుడు చూద్దాం.కన్నప్ప అనగానే తెలుగు సినీ ప్రేక్షకులకు 1955లో విడుదలైన కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్ నటించిన కాళహస్తి మహత్యం, 1976లో బాపు దర్శకత్వంలో వచ్చిన భక్త కన్నప్ప చిత్రాలు గుర్తుకు వస్తాయి. సహజంగానే ఈ రెండు క్లాసిక్ సినిమాలతో ప్రస్తుత కన్నప్పను పోల్చే వారుంటారు. అయితే నేటి అధునాతన సాంకేతికతను ఉపయోగించుకుని, భారీ స్థాయిలో మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మించారు. హిందీలో మహాభారతంతో పాటు పలు భక్తిరస సీరియల్స్‌ను రూపొందించిన ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు.కథా సంగ్రహం కన్నప్ప కథ అందరికీ సుపరిచితమే. కోయ గూడేనికి చెందిన తిన్నడు చిన్ననాటి చేదు అనుభవాల వల్ల నాస్తికుడిగా మారతాడు. తమ గూడెం క్షేమం కోసం నరబలి ఇవ్వాలని చెప్పే మారమ్మ అంటే అతనికి ఏమాత్రం ఇష్టం ఉండదు. అయినా తండ్రి నాథనాధుడు (శరత్ కుమార్) మాట కాదనలేక తన కోపాన్ని అణచుకుంటాడు. ఈ ఆటవీ ప్రాంతంలో మరో మూడు కొండ జాతులు నివసిస్తుంటాయి. వాటిలో భద్రగణం ఉండే గూడెంలో దివ్య శక్తులు కలిగిన వాయులింగం ఉంటుంది. దానిని ఇతరుల కంట పడకుండా మహదేవ పూజిస్తుంటాడు. ఈ శక్తివంతమైన వాయులింగాన్ని సొంతం చేసుకోవాలని అత్యంత క్రూరుడైన కాలముఖుడు ప్రయత్నిస్తాడు. అతడిని ఎదుర్కోవడానికి నాలుగు గూడేల ప్రజలు ఏకమవ్వాలని నాథనాధుడు సూచిస్తాడు. మరి నాథనాధుడి కోరికను మన్నించి, వీరంతా ఒక్కటయ్యారా? కాలముఖుడిని సమర్థవంతంగా ఎదుర్కొన్నారా? నాస్తికుడైన తిన్నడు ఆస్తికుడిగా ఎలా మారాడు? వాయులింగాన్ని దర్శించుకోవాలని కలలు కన్న తిన్నడి భార్య నెమలి (ప్రీతి ముకుందన్) కోరిక తీరిందా? తిన్నడిని భక్తి మార్గం వైపు నడిపించడానికి పరమ శివుడు రుద్ర (ప్రభాస్)ను ఎలా పావుగా ఉపయోగించుకున్నాడు? అన్నది మిగతా కథ. ధూర్జటి విరచిత శ్రీకాళహస్తీశ్వర మహాత్మ్యం గ్రంథంతో పాటు మరికొన్ని పురాణాల్లోని అంశాలను తీసుకుని తిన్నడి కథను రూపొందించారు. ద్వాపరయుగంలోని అర్జునుడే ఆ తర్వాత తిన్నడిగా జన్మించాడని అంటారు. అందుకు కిరాతార్జునీయంను ఆధారంగా చూపుతారు. పరమ శివుడు కిరాతుడిగా వచ్చి అర్జునుడి శక్తిని పరీక్షించి పాశుపతాస్త్రం ఇచ్చాడని చెబుతారు. అదే సమయంలో తనకు మోక్షం ప్రసాదించమని అర్జునుడు కోరగా, తిన్నడిగా పుట్టినప్పుడు మోక్షం ప్రసాదిస్తానని శివుడు చెప్పినట్టుగా ఉంది. ఈ చిత్రంలో ఆ ఎపిసోడ్‌ను కూడా చూపించారు.విశ్లేషణ మూడు గంటల నిడివి ఉన్న కన్నప్ప చిత్రంలో మొదటి రెండు గంటలు వీర కన్నప్ప గాథను చెప్పిన దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్.. చివరి గంటను భక్త కన్నప్పగా మలిచారు. దాంతో ఒకే టిక్కెట్‌పై రెండు చిత్రాలు చూసిన భావన కలుగుతుంది. మొదటి రెండు గంటలు కన్నప్ప ప్రేమాయాణం, అతని వీరత్వానికి ప్రాధాన్యం ఇచ్చారు. కాలముఖుడి మరణం తర్వాత ప్రభాస్.. రుద్రగా ఎంట్రీ ఇచ్చిన దగ్గర నుండి సినిమా పోకడ పూర్తిగా మారిపోతుంది. మరీ ముఖ్యంగా ప్రభాస్‌కు మోహన్ బాబుకు, ప్రభాస్‌కు తిన్నడికి, ప్రభాస్‌కు నెమలికి మధ్య ఉండే సన్నివేశాలు సినిమాను నిలబెట్టాయి. అలాగే తనవు చాలించే ముందు నాథనాధుడికి, అతని కొడుకు తిన్నడికి మధ్య సాగే సంభాషణలు ఆర్ద్రతతో కూడుకుని ఆకట్టుకుంటాయి.సినిమా శివపార్వతుల సంభాషణతో మొదలవుతుంది. అక్కడ నుండి విష్ణు కవల కుమార్తెలు అరియానా, వివియానా పాడే పాటతో దారిలో పడుతుంది. బాల తిన్నడిగా విష్ణు కుమారుడు అవ్రామ్ నటించాడు. అతను తెర మీద చూడటానికి బాగానే ఉన్నా.. కోయ బాలుడిగా అతని సంభాషణలు సెట్ కాలేదు. ఎవరితోనైనా డబ్బింగ్ చెప్పించి ఉండాల్సింది. ఇక ప్రారంభంలో శివపార్వతులకు సంబంధించిన సంభాషణలు విన్నప్పుడు ఆదివారం టీవీలో వచ్చే హిందీ డివోషనల్ డబ్బింగ్ సీరియల్ చూస్తున్న భావన కలుగుతుంది. అయితే అది కాసేపు మాత్రమే! తర్వాత సినిమా గాడిలో పడిపోతోంది.నటీనటుల ప్రతిభ నటీనటుల్లో ప్రధానంగా చెప్పుకోవాల్సింది మోహన్ బాబు గురించి. మహదేవ ఆయన అద్భుతంగా నటించారు. తిన్నడిగా మంచు విష్ణు తనవంతు పూర్తి న్యాయం చేయడానికి కృషి చేశాడు. సినిమా క్లయిమాక్స్‌కు చేరేసరికి శివ భక్తుడిగా మారిన వైనం అందరినీ ఆకట్టుకుంటుంది. నటుడిగా విష్ణులో పరిణతి కనిపిస్తుంది. నెమలి పాత్రలో ప్రీతి ముకుందన్ గ్లామరస్‌గా కనిపించింది. యువతను ఉత్తేజపరిచే విధంగా ఆమెపై చిత్రీకరించిన రెండు పాటలు ఉన్నాయి. ప్రభాస్ స్క్రీన్ మీద కనిపించినంత సేపు గూస్ బంప్స్ రావడం ఖాయం. అతని ఆహార్యానికి తగినట్టుగానే మంచి సంభాషణలు పడ్డాయి. పనిలో పనిగా ఆ పాత్ర పెళ్లి గురించి చేసిన ప్రస్తావన.. థియేటర్‌లో విజిల్స్ వేయిస్తుంది. సినిమా ప్రారంభం అక్షయ్, కాజల్‌తో మొదలై, మోహన్ లాల్ ఎంట్రీతో ఇంటర్వెల్ బ్యాంగ్ పడుతుంది. ఇక మూవీ ప్రీ క్లయిమాక్స్‌లో ప్రభాస్ ఎంట్రీ ఉంటుంది. ఆ రకంగా ఈ ప్రత్యేక పాత్రధారులను దర్శకుడు చక్కగా వాడుకున్నారు. విష్ణు తండ్రిగా శరత్ కుమార్ చక్కని నటన ప్రదర్శించారు. ఇతర కీలక పాత్రలను మధుబాల, ముఖేష్ రిషి, కౌశిక్, శివబాలాజీ, రఘుబాబు, ఐశ్వర్య, బ్రహ్మానందం, సప్తగిరి, బ్రహ్మాజీ, సురేఖవాణి, దేవరాజ్, అర్పిత్ రాంకా తదితరులు పోషించారు.స్టిఫెన్ దేవస్సి సమకూర్చిన సంగీతం, షెల్డన్ చౌ సినిమాటోగ్రఫీ, ఆకెళ్ల శివప్రసాద్ సంభాషణలు చెప్పుకోదగ్గవిగా ఉన్నాయి. సుద్దాల అశోక్ తేజ, రామజోగయ్యశా శ్రీమణి పాటలను రాశారు. సినిమా నిడివి విషయంలో ఇంకాస్త జాగ్రత్త పడి ఉంటే బాగుండేది. బయట ప్రచారం జరిగినట్టుగా ఎవరినీ కించపరిచే సన్నివేశాలు కానీ, ఎవరినీ తక్కువ చేసి చూపే సీన్స్ కానీ ఇందులో లేవు. ప్రొడక్షన్ వాల్యూస్‌కు మోహన్ బాబు పెద్ద పీట వేశారు. భారీగానే ఖర్చు పెట్టారు. కానీ గ్రాఫిక్స్ మాత్రం కొన్ని చోట్ల ఆ స్థాయిలో లేవు. ఎలాంటి అంచనాలు పెట్టుకోకుండా థియేటర్‌కు వచ్చి"కన్నప్పను చూస్తే.. ప్రేక్షకులకు సర్ ప్రైజింగ్‌గా అనిపిస్తుంది. అయితే కమర్షియల్‌గా వారికి ఈ పాజిటివిటీ ఏ మేరకు ఉపకరిస్తుందనేది వేచి చూడాలి.

# దంగల్‌ను బ్యాన్ చేయడం పొరపాటే: పాకిస్థాన్ మంత్రి పశ్చాత్తాపం




బాలీవుడ్ నటుడు ఆమిర్ ఖాన్ నటించిన దంగల్ సినిమాను పాకిస్తాన్ లో విడుదల చేయకపోవడంపై ఆ దేశానికి చెందిన సీనియర్ మంత్రి ఇప్పుడు విచారం వ్యక్తం చేశారు. తాను దేశ సమాచార శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఈ సినిమాను నిషేధించడం తప్పని ఆమె అన్నారు. ఇందులో భారత జాతీయ గీతం, జెండా తొలగించాలని పాక్ సెన్సార్ సూచించడంతో ఆమిర్ ఖాన్ నిరాకరించారు. 2019 నుంచి పాకిస్థాన్ భారతీయ సినిమాలపై నిషేధం విధించింది.గతేడాది ప్రధాని షేక్ హసీనా నాయకత్వంలోని అవామీ లీగ్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో జరుగుతోన్న పరిణామాలు ఆందోళనకు గురిచేస్తున్నాయి.చైనా, పాకిస్థాన్ కలిసి కొత్తగా ఒక కూటమిగా..చైనా, పాకిస్థాన్ కలిసి కొత్తగా ఒక కూటమిగా ఏర్పడతాయనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనికి బలం చేకూరేలో చైనాలోని కున్మింగ్‌లో జూన్ 19న చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ అధికారులు ఒక సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశం తరువాత, ఈ మూడు దేశాలు కలిసి కొత్త కూటమిని ఏర్పాటు చేస్తాయనే ఊహాగానాలు మరింత బలపడ్డాయి. కానీ, తాజాగా ఈ ప్రచారాన్ని బంగ్లాదేశ్ తోసిపుచ్చింది.భారత్‌ను పక్కన పెట్టే ఉద్దేశంతో దీనిపై బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల సలహాదారు ఎం. తౌహిద్ హుస్సేన్ మీడియాతో మాట్లాడారు. అది కేవలం అధికారుల స్థాయి సమావేశం మాత్రమేనని, రాజకీయ స్థాయి సమావేశం కాదని ఆయన అన్నారు. భారత్‌ను పక్కన పెట్టే ఉద్దేశంతో ఈ సమావేశం జరిగిందా అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, మూడో పక్షాన్ని లక్ష్యంగా చేసుకున్నది మాత్రం కాదు" అని అన్నారు.పాక్‌కు అడ్డుకట్ట వేసేందుకు..కానీ, ఈ విషయంపై చైనా, పాకిస్థాన్ వేర్వేరు ప్రకటనలు చేశాయి. మూడు దేశాల సహకారంపై చర్చించామని, పరస్పర నమ్మకం, సమానత్వం, అభివృద్ధి ఆధారంగా ముందుకు సాగాలని నిర్ణయించామని తెలిపాయి. అంతేకాకుండా, జాయింట్ వర్కింగ్ గ్రూప్‌గా ఏర్పడాలని ఒక అభిప్రాయానికి వచ్చినట్లు పేర్కొన్నాయి. అయితే, బంగ్లాదేశ్ మాత్రం వర్కింగ్ గ్రూప్ ఏర్పాటు గురించి తన ప్రకటనలో ప్రస్తావించలేదు. పాక్‌కు అడ్డుకట్ట వేసేందుకు భారత్ తుల్‌బుల్ ప్రాజెక్టును పునరుద్ధరించడానికి సిద్ధమవుతోన్న తరుణంలో కొత్త కూటమి తెరపైకి వచ్చింది.బంగ్లాదేశ్‌పై భారత విధించిన వాణిజ్య ఆంక్షలు ఈ పరిణామాలపై భారత్ స్పందించింది. నిశితంగా గమనిస్తున్నామని భారత విదేశాంగ శాఖ గురువారం ప్రకటించింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ..మన ప్రయోజనాలు, భద్రతను ప్రభావితం చేసే పరిసర పరిణామాలపై మేము ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతుంటాం.. ఒక్కో దేశంతో మన సంబంధాలు వాటి సొంత ప్రాధాన్యంతో ఉన్నా, పరిణామాలు, పరిస్థితులను దృష్టిలో ఉంచుకునేలా వాటిని మేము పరిగణిస్తాం అని చెప్పారు.భద్రతా కారణాలతో భారత ప్రభుత్వం నిషేధం ఈ నిర్ణయాలు బంగ్లాదేశ్ చర్యల ఆధారంగా తీసుకున్నవే. భారతదేశం ఎప్పటికప్పుడు ఈ సమస్యలను ప్రామాణిక చర్చల వేదికలపై, ముఖ్యంగా వాణిజ్య కార్యదర్శి స్థాయి సమావేశాల్లో కూడా ప్రస్తావించింది. ఎప్పటి నుంచో పెండింగ్‌లో ఉన్న వాటి పరిష్కారం కోసం మేము ఎదురుచూస్తున్నాం," అని తెలిపారు. భారత పత్తి, బియ్యం వంటి వస్తువుపైన ఆంక్షలు విధించిన తరువాత, భారత ప్రభుత్వం భద్రతా కారణాల నెపంతో నిషేధం అమలు చేసిందని చెప్పారు.

# చైనా రక్షణ మంత్రితో రాజ్‌నాథ్ సింగ్ భేటీ..



రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. కింగ్‌డావోలో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ రక్షణ మంత్రుల సమావేశానికి హాజరైన రక్షణ మంత్రి.. ఇవాళ చైనా రక్షణ మంత్రి అడ్మిరల్ డాంగ్‌జున్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా డాంగ్‌జున్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించడానికి, చైనాతో దౌత్య సంబంధాలను మెరుగుపరచడానికి నాలుగు అంశాల ఫార్ములా రాజ్‌నాథ్ ప్రతిపాదించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.వివాదాలకు శాశ్వత ముగింపు నాలుగు అంశాల్లో.. 2024లో బలగాల ఉపసంహరణ కోసం చేసుకున్న ఒప్పందానికి ఇరు దేశాలు కట్టుబడి ఉండటం, సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలను పూర్తిగా చల్లార్చేందుకు నిరంతర ప్రయత్నాలు కొనసాగించడం, సరిహద్దుల మార్కింగ్, డీలిమిటేషన్ ప్రక్రియను వేగవంతం చేసి వివాదాలకు శాశ్వత ముగింపు పలకడం, ఇరు దేశాల మధ్య ఉన్న విభేదాలన పరిష్కరించుకొని సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి ఇప్పటికే ఉన్న ప్రత్యేక ప్రతినిధుల స్థాయి యంత్రాంగాన్ని ఉపయోగించుకొని కొత్త ప్రక్రియలను రూపొందించడం ఉన్నాయి. ఇక ఈ భేటీలో ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్ వంటి అంశాలను కూడా చైనా రక్షణ మంత్రి ముందు రాజ్‌నాథ్ ప్రస్తావించారు.చైనా రక్షణ మంత్రిత్వ శాఖ అధికారికంగా స్పందించనప్పటికీ, ఈ చర్చలు సానుకూల వాతావరణంలో జరిగాయని భారత వర్గాలు పేర్కొన్నాయి.